నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
సోమవారం | డిసెంబర్ 30, 2024
www.navatelangana.com

సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-నర్సంపేట

పట్టణంలోని 10 వార్డులో సీసీ రోడ్ల నిర్మాణ పనులను కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్ ప్రారంభించారు. ఆదివారం వార్డులోని ఎండీ అఫ్జల్ ఇంటి నుంచి వెంకటేశ్వరావు ఇంటి వరకు, తుమ్మలపెల్లి సురేందర్ నుంచి మాదరపు ఈశ్వరయ్య ఇంటి వరకు సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా కౌన్సిలర్ పద్మప్రసాద్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కిందటేడాది 10 వార్డు అభివృద్ధికై రూ.ఒక కోటి 80లక్షల టీయూఎఫ్ ఐడీసీ నుంచి మంజూరు చేయించారని తెలిపారు. పోచమ్మ టెంపుల్, వివేకనందకాలనీ, అటవీ శాఖ కార్యాలయం వెనుక శివనగర్‌లో సీసీ రోడ్లు, డ్రైయినేజీ పనులకు టెండర్‌లు పూర్తయ్యాయని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు సదరు కాంట్రాక్టర్‌లచే పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈకార్యక్రమంలో వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రముఖులు తండా రమేష్, మాదారపు ఈశ్వరయ్య, మామిడాల భిక్షపతి, పుట్ట సాంబమూర్తి, పుట్ట రవికుమార్, వెంకటేశ్వరావు, శేర్ల శ్రీనివాస్, పస్తం కృష్ణ, మణికంఠ వేణు, సాంబమూర్తి, వీరన్నర, ఎల్ఐసీ అడ్వయిజర్ మోహన్‌రెడ్డి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

లక్ష డప్పులు..వెయ్యి గొంతుల నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నర్సంపేట

లక్ష డప్పులు, వెయ్యి గొంతుల నర్సంపేట నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నికైనట్లు ప్రకటించారు. ఆదివారం ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో సంఘం వరంగల్ జిల్లా అధికార ప్రతినిధులు బొమ్మర రవి, మెట్‌పల్లి కొమురయ్య సమక్షంలో జిల్లా అధ్యక్షులు తాళ్ల సునీల్ అధ్యక్షతన ఈనూతన కమిటీ ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ సాధనకై ఫిబ్రవరి 3న నిర్వహించనున్న లక్ష డప్పులు, వెయ్యి గొంతుల కార్యక్రమానికి ప్రతి మాదిగ కదిలొచ్చి విజయవంతం చేయాలని కోరారు. మంద కృష్ణ మాదిగ 30 ఏళ్లుగా ఎస్సీ న్యాయమైన ఎస్సీ వర్గీకరణ పోరాటం చేపడుతున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని దీనిని మాదిగలు పోరాటాలలో ఎదుర్కొవాలన్నారు.

సంఘం నియోజవర్గ నూతన అధ్యక్షులుగా అబ్బదాసి యాకయ్య, ప్రధాన కార్యదర్శి బరిగెల రవీందర్, కో-ఆర్డినేటర్ మంకాల సాంబరాజు, ఇన్‌ఛార్జ్‌గా గోవిందు రాజేందర్, అధికార ప్రతినిధిగా గాదెపాక బాబు, సలహాదారులుగా కన్నం వెంకన్న, తడుగుల విజయ్, కట్ల రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా మేకల రాజు, నల్లబెల్లి మేఘం, మాదాసి బాబు, దార శంకర్, మంద సందీప్, యాకాంబ్రం, భిక్షపతి, ఇనుగాల రఘువరన్, సహాయ కార్యదర్శిగా శ్రీశైలం, మునిగే యాకూబ్, పరికి లక్ష్మణ్, పులిగిల్ల నరేష్, చిన్నపెల్లి లక్ష్మణ్, దిలీప్, ల్యాదెల్ల హరీష్, తూళ్ల యాకయ్య తదితర కమిటీ సభ్యులు ఎన్నికైయినట్లు తెలిపారు.

జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో అపూర్వ సమ్మేళనం

ఆప్యాయతలతో వెల్లువిరిసిన బాల్య స్నేహం

25 ఏళ్ల తర్వాత కలుసుకున్న బాల్య స్నేహితులు



నవతెలంగాణ-రాయపర్తి

దాదాపు 25 సంవత్సరాల కిందట వారంతా కలిసి ఒకే పాఠశాలలో చదువుకున్నారు. తరువాత వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా వారంతా ఒక్కచోట కలుసుకునేందుకు చిన్ననాడు చదువుకున్న రాయపర్తి జడ్పీఎస్ఎస్ పాఠశాలే వేదికైంది. దాంతో పాఠశాల అవరణం ఆనందపరవశంతో నిండింది. పాఠశాలలో 1997-98 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు వారి ఆత్మీయ సమ్మేళనం అపూర్వంగా జరుపుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ కుటుంబ సభ్యుల బాగోగులు తెలుసుకున్నారు. చదువుకున్న రోజుల్లోని జ్ఞాపకాలను పంచుకొని ఉబ్బి తబ్బిపోయారు. కలిసి చదువుకున్న తరగతి గదులను, బ్లాక్ బోర్డులను చూసుకుంటూ ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. క్రీడా మైదానంలో కలియ తిరుగుతూ చిన్న పిల్లల గంతులు వేశారు. అందరూ కలిసి విందు భోజనాలు ఆరగించి గ్రూప్ ఫొటోలు దిగి నూతన జ్ఞాపకాలను పదిలం చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు బిల్లా విజయలక్ష్మి, ఎన్నం రాంనర్సయ్య, రఘునందన్‌రెడ్డి, కొయ్యడ వాసంతి, పాకాల చంద్రశేఖర్‌రావు, కొల్లూరి డానియల్‌లను పూలమాలలు, శాలువాలు, మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో 95 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక వ్యవస్థను సరళీకృతంలో మన్మోహన్ సింగ్ కీలకం



నవతెలంగాణ-పర్వతగిరి

భారత దేశ ఆర్థిక వ్యవస్థను సరళీకృతం చేయడంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పాత్ర ఎంతో కీలక పాత్ర పోషించారని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం మన్మోహన్ సింగ్ మరణం పట్ల సంతాపం ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కూసం రాంచందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడుగు వినయ్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కొమ్ము రమేష్, యూత్ కాంగ్రెస్ వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి భూక్య విజేందర్‌నాయక్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు భూక్య సురేందర్, దేవరాజ్, పెద్ద తండా యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు లూనావత్ నరేష్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరెడ్ల సూరయ్య, చింతకుంట్ల మల్లికార్జున్, వర్ధినేని పాపారావు, నూనె మణికంఠ, వంగ సాయి, జంగ సాంబయ్య, రంజిత్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

తరుణ్‌కు నాయకుల పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని వడ్లకొండకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త చెన్నూరి రమేష్ కొడుకు చెన్నూరి తరుణ్ గత మూడు రోజుల క్రితం బైకు అదుపుతప్పి కింద పడడంతో సంరక్ష హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో పర్వతగిరి మండల నాయకుడు అత్తి కుమారస్వామి ఆదివారం హాస్పిటల్‌కు వెళ్లి బాధితుడికి మనో ధైర్యం కల్పించారు. ఈకార్యక్రమం లో ఆయనతో పాటు వడ్లకొండ గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బైరి రాజేష్, దెక్క అనిల్ తదితరులు ఉన్నారు.

గ్రంథాలయాలతో నిరంతర చైతన్యానికి కృషి

సెలూన్‌లో 'లీడ్ లైబ్రరీ' ప్రారంభం

నవతెలంగాణ-నర్సంపేట



గ్రంథాలాయాలతో నిరంతర చైతన్యానికి కృషి చేస్తున్నట్లు లీడ్ గ్రంథాలయ వ్యవస్థాపకులు కాసుల రవికుమార్ తెలిపారు. ఆదివారం రవికుమార్ పుట్టిన రోజున పట్టణంలోని సుప్రీమ్ సెలూన్‌లో మినీ లైబ్రరీని ఏర్పాటు చేశారు. పలు రకాల పుస్తకాలను ఆవిష్కరించారు. గ్రంథాలయాలతో పాఠకులను పెంచుతూ చైతన్యవంతులుగా చేయడమే తమ లక్ష్యమని రవి కుమార్ చెప్పారు. ప్రతి ఒక్కరు పుస్తక పఠనాన్ని అలవర్చుకుంటేనే సామాజిక పరమైన అంశాలను అవగాహన పెరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కాసుల వివేక్, సాహితి సిరి, సుప్రీమ్ సెలూన్ నిర్వాహకులు రాము, ఎర్రబోయిన రాజశేఖర్, రవికాంత్, హైమద్, శ్రావణ్, శ్రీనివాస్, శ్రీను, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

పులి సంచారంతో భయాందోళనలో ప్రజలు..

- పాకాల అభయారణ్యంలోకి వెళ్లినట్లు
- నిర్ధారించిన అటవీశాఖాధికారులు
- చెక్ పోస్టు వద్ద రాత్రి వేళల్లో వాహనాల నియంత్రణ..
- అప్రమత్తంగా ఉండాలని పోలీసులు..

నవతెలంగాణ-నర్సంపేట



నాలుగు రోజులుగా డివిజన్‌లో పులి సంచరించడంతో జనం భయాందోళన చెందుతున్నారు. కొద్ది రోజులుగా అటవీ నుంచి మైదాన ప్రాంతంలో చిరుత పులి పంట పోలాల్లో సంచరించిన ఆనవాళ్లను అటవీ శాఖ, పోలీసులు నిర్ధారించారు. రెండురోజుల క్రితం నల్లబెల్లి, నర్సంపేట మండలాల్లోని రుద్రగూడెం, నల్లబెల్లి శివారులో పులి తిరుగుతున్నట్లు కాళ్ల అచ్చుల ఆధారంగా అటవీ శాఖ అధికారులు గుర్తించారు. ఈప్రాంతంలోని రైతులను, సాధారణ జనాలను అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. ఆదివారం నర్సంపేట మండలంలోని రాజుపేట, జంగాలపెల్లి తండా గ్రామాల సమీపంలోని పంట పొలాల్లో పులి సంచరిస్తుందని పలువురు రైతులు గమనించి పోలీసులకు, అటవీ శాఖాధికారులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన సీఐ డి.రమణమూర్తి, ఎస్సై రవి కుమార్, అరుణ్ తదితర పోలీసుల బృందం పరిసర ప్రాంతాలను సందర్శించారు. అటవీ శాఖ రేంజ్ అధికారి కిరణకుమార్ పలువురు సెక్షన్ అధికారులు, బీట్ ఆఫీసర్‌లు పులి సంచరించిన ప్రాంతాలను గుర్తించారు. పులి సంచరిస్తున్నందున ప్రజలు సాయంత్రం 4 గంటలకు ముందే ఇంటికి చేరుకోవాలని, పొలాల్లోకి ఒంటరిగా వెళ్లకూడదని సూచించారు. పశువులు, మేకల కాపరులు జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ రమణమూర్తి సూచించారు. ఎట్టకేలకు పులి మైదాన ప్రాంతం నుంచి పాకాల అభయారణ్యంలోకి వెళ్లినట్లు అటవీ శాఖాధికారులు ధృవీకరించారు. అడవీలోకి ఎట్టి పరిస్థితిల్లోనూ జనం వెళ్లకూడదని హెచ్చరికలు జారీ చేశారు. డివిజన్‌లోని నల్లబెల్లి మండలం కొండాపురం, గోవిందాపూర్, ఆశ్రవెల్లి, ఖానాపురం మండలంలోని దబ్బీర్‌పేట, కీర్యాతండా, పాకాల అభయారణ్యంలోనూ ఈ30 యేండ్లలో పులులు సంచరించడం పరిపాటిగానే చెప్పొచ్చు. అటవీ శాఖాధికారులు పాకాల, కొత్తగూడ అటవీ ప్రాంతంలో ఇటీవల సంచరిస్తున్నట్లు కొద్ది రోజులుగా ప్రకటించారు. పాకాల-కొత్తగూడ రోడ్డు మార్గంలో పులి రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులకు తారసపడిన వీడియో దృశ్యాలు కొద్ది రోజుల క్రితం సోషల్ మీడియాల్లో వైరల్ అయింది. ఇటీవల పులులు, ఇతర అటవీ జంతువులు తిరుగుతున్నట్లు హెచ్చరిస్తూ పాకాల చెక్ పోస్టు వద్ద రాత్రి వేళల్లో రాకపోకలను నియంత్రించారు. ఈ రోడ్డు మార్గంలో వాహనాలలో రాత్రి వేళలల్లో వెళ్లినట్లయితే జంతువుల బారిన పడి ప్రమాదాలను ఎదుర్కొవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ప్రాంతంలో రాత్రి వేళల్లో రాకపోకలు కొంత మేర నిలిచిపోయాయి. చాలా ఏండ్లకు పాకాల అభయరణ్యం, కొండాపురం తదితర అటవీప్రాంతంలో పులులు, అటవీ దున్నలు, గుడ్డెలుగులు తదితర అటవీ క్రూర జంతువులు సంచరించడం కొసమెరుపు.

ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..

- గ్రామ సర్పంచ్ పోటీలో మల్లేశంగౌడ్
- ఉద్యమకారులతోనే గ్రామాభివృద్ధి సాధ్యం
- తొర్రూర్ వ్యవసాయ మార్కెట్
- మాజీ డైరెక్టర్ వీరగాని మల్లేశం గౌడ్



నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు గ్రామం అన్ని రంగాలుగా అభివృద్ధి చెందాలంటే అది కేవలం ఉద్యమకారులతోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ పార్టీ ఆగ్రామ సర్పంచ్‌గా పోటీలో ఉంటున్నానని ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తానని ఆ గ్రామ సర్పంచ్ బరిలో ఉంటున్న అభ్యర్థి, తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ వీరగాని మల్లేశం గౌడ్ తెలిపాడు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 2001 తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆప్రాంతం నుంచి ఎంతగానో కృషి చేశారని, టీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ తలపెట్టిన ప్రతి కార్యక్రమంలో పాల్గొని ప్రజల్లో చైతన్య పరుస్తూ ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ఆ రోజు నుండి ఈరోజు వరకు పార్టీని వీడకుండా ఉన్నానని, నెల్లికుదురు గ్రామాన్ని ఎంతవరకు పూర్తిస్థాయిలో ఎవరు అభివృద్ధి చేసిన పాపాన పోలేదన్నారు. గ్రామాన్ని అభివృద్ధి పరిచేందుకు సర్పంచ్ అభ్యర్థి బరిలో నుండి టీఆర్ఎస్ పార్టీ నుండి ఉండబోతున్నానని ప్రజల ఆశీర్వదించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు వంట-వార్పు కార్యక్రమాలు కులవృత్తుల, ప్రజలను ఇంటింటి కరపత్రాల కార్యక్రమం, రాస్తారోకో ప్రతి గ్రామంలో ప్రజల చైతన్యపరిచేందుకు ఎంతోగానో కృషి చేస్తున్నామన్నారు. తనను టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించుకుంటే యువతను అన్ని రంగాల్లో ముందుంచేందుకు కృషి చేస్తానన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎన్నో రంగాలు అభివృద్ధి చెందాయని, తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ రాష్ట్రంగా మార్చేందుకు కేసీఆర్ కుటుంబం అహర్నిశలు కృషి చేసిందని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాలుగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని తెలిపారు.

పార్టీ బలోపేతం కోసం యువత పని చేయాలి

- పరకాల నియోజకవర్గ యూత్
- కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్

నవతెలంగాణ-సంగెం



పరకాల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన యువత నూతన ఉత్సాహంతో పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఆదివారం సంగెం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుగులోత్ రమేష్ నాయక్ అధ్యక్షతన జరిగిన నూతనంగా పరిచయ సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ హాజరై మాట్లాడారు. ముందుగా ఎన్నికైన పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ యువత, అన్ని గ్రామాల యూత్ నాయకులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు రెండు నిమిషాలు మౌనవ్రతం పాటించారు. అనంతరం నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిని, మండల అధ్యక్షుడిని కమిటీ సభ్యులను, యువజన కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ప్రతిపక్షాల విమర్శలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. పరకాల నియోజకవర్గంలో అన్ని పాత కమిటీలను రద్దు చేసి నూతన కమిటీలను కాంగ్రెస్ పార్టీ ఎన్నిక చేసిందన్నారు. గత పది సంవత్సరాలు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను, ప్రజలపై జరిగిన దౌర్జన్యాలను యువత ప్రజలకు తెలియజేయాలని సూచించారు. పరకాల నియోజకవర్గం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ధృఢ సంకల్పంతో ఉన్నారన్నారు. అనంతరం మండల అధ్యక్షుడు రమేష్‌నాయక్ మాట్లాడుతూ ఇక నుండి గ్రామాల్లో యువతను బలపేతం చేస్తానన్నారు. యువత ప్రతి కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ అచ్చ వర్ష, మండల ఉపాధ్యక్షులు మందాటి అనిల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భరత్, కార్యదర్శి సన్నీ, శ్రీకర్, ఆగపాటి రామకృష్ణ, దామరప్పుల వీరేష్, జిల్లా నాయకులు మర్రి క్రాంతి, గీసుకొండ వైస్ ప్రెసిడెంట్ మండల నరేష్, రాజు, రఘు, కార్తీక్, కత్తి నరేష్, వివిధ గ్రామాల యువజన కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భూమిలేని నిరుపేదలకు రూ.12 వేలు చెల్లించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎ.వీరయ్య



నవతెలంగాణ- మరిపెడ

భూమిలేని నిరుపేదలందరికీ రూ.12వేలు ప్రభుత్వం చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అలువాల వీరయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఆదివారం రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఈసందర్భంగా అలువాల వీరయ్య మాట్లాడుతూ గత ఎన్నికల్లో రైతు కూలీలను ఆదుకుంటామని ప్రభుత్వాలు హామీ ఇచ్చినా నేటికి అమలుకు నోచుకోలేదని వీరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాక రైతులకు రుణమాఫీ పూర్తిస్థాయిలో చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో ఉన్న కౌలు రైతులను ఆదుకొని వారికి ప్రత్యేకమైన సాయం అందించాలని కోరారు. ఇప్పటికే చాలా ప్రాంతంలో కౌలు రైతులు, పేద రైతులు, పెట్టిన పెట్టుబడులు వెళ్లక అకాల వర్షాలకు పంటలు నష్టపోయి తీవ్రంగా ఇబ్బందులు గురవుతున్న వారికి పంట నష్టపరిహారం చెక్కులను తక్షణమే ప్రభుత్వం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిఎడల రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన ఈసందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందాల రమేష్, అల్లి శ్రీనివాస్‌రెడ్డి, నందిపాటి వెంకన్న, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్వాయి రాములు, తాటికొండ అనంతచారి, ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు కొండ ఉప్పలయ్య, దుర్గయ్య, వడ్లకొండ ఉప్పలయ్య, కామెడ్ల వెంకన్న, బల్లెం పాపయ్య ఎల్లమ్మ, మమత, మాధవి, పద్మ ఉన్నారు.

సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

నవతెలంగాణ-వరంగల్



ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర గహ నిర్మాణ శాఖ చీఫ్ ఇంజినీర్ చాణక్య అన్నారు. ఆదివారం జీడబ్ల్యూఎంసీ పరిధిలోని కాశిబుగ్గ, తదితర ప్రాంతాల్లో ఇందిర మ్మ ఇళ్ల సర్వే ఆన్‌లైన్‌లో నమోదు తీరును ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన సర్వే నమో దులో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. తప్పులు లేకుండా యాప్‌లో సర్వే వివరాలు నమోదు చేయాలని, సర్వే యాప్ ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించు కోవాలన్నారు.సర్వే పారదర్శకంగా కొనసాగాలని, ఇళ్ల లేని నిరుపే దలను గుర్తించి వారికి లబ్ధి చేకూర్చాలని అధికారులకు సూచించారు.

ఈకార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జీడబ్ల్యూఎంసీ అదనపు కమిషనర్ జోనా, ఉప కమిషనర్లు కష్టారెడ్డి, రెవెన్యూ అధికారులు శ్రీనివాస్, శహజాది బేగం తదితరులు పాల్గొన్నారు.

భూమిలేని నిరుపేదలందరికి చేయూతనందించాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

భూమిలేని వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు మొగులోజు శారద అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శారద మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం భూమి లేని పేదలకు ఈపథకాన్ని వర్తింప చేయడంలో ఉపాధి హామీలో పని దినాలను కొలమానం చేస్తూ ఇవ్వాలని నిర్ణయించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పని పూర్తి చేసిన వారికి మాత్రమే ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం సమంజసం కాదని, ఉపాధి హామీలో గత కొన్ని సంవత్సరాల నుండి పనులు సక్రమంగా జరగడం లేదన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఏనుగుతల నరేష్, కె.చంద్రకళ, నరసింహారావులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు స్పందన ఎంపిక

నవతెలంగాణ - చెన్నారావుపేట



వరంగల్ ఓ సిటీ చింతల్ గ్రౌండ్ లో జరిగిన వరంగల్ జిల్లాస్థాయి ఖోఖో పోటీలలో మండలం లోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థిని స్పందన రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం తేజావత్ జయ తెలిపారు. రాష్ట్రస్థాయి సీఎం కప్ ఖోఖో పోటీలు డిసెంబర్ 30, 31, జనవరి 1,2 తేదీలలో వరంగల్ చింతల్ లోని ఓ సిటీ గ్రౌండ్‌లో జరుగుతాయని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి స్పందనను, అదేవిధంగా వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్నను హెచ్ఎం జయ, ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, సిహెచ్ మాధవి, ఎల్.మొగిలి, జి సుందర్, కె.మాధవి, వర్దెల్లి సతీష్‌కుమార్, రమాదేవి, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు అభినందించారు.

అయ్యప్ప స్వామి మహా పడిపూజ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లిలోని శ్రీ దూడల మల్లిఖార్జున స్వామి ఆలయంలో రేపు మంగళవారం ఉదయం 8 గంటలకు అయ్యప్ప స్వామి సామూహిక మహా పడిపూజ కార్యక్రమం, కలిశాభిషేకం కార్యక్రమాలను వైభవంగా నిర్వహించబడునని, .అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు అయ్యప్ప మాలధారణ కమిటీ కోరారు. అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మాదిగ దండోరా కళాకారుల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - చెన్నారావుపేట

మాదిగ దండోరా కళాకారుల సంఘం నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు తాళ్ళ సునీల్ ఆద్వర్యంలో ఎన్నుకున్నారు. నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులుగా అబ్బదాసి యాకయ్య, కార్యదర్శిగా బరిగెల రవీందర్‌లు ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షులు తాళ్ళ సునీల్ తెలిపారు. వీరి ఎన్నికపట్ల పాపయ్యపేట, అమీనాబాద్ గ్రామాలకు చెందిన కళాకారులు డివిజన్ కమిటీకి ఎన్నిక కావడంతో పలువురు కళాకారులు హర్షం వ్యక్తం చేశారు.

అప్పుల బాధ భరించలేక మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-ఖానాపురం

గృహ నిర్మాణానికి తెచ్చుకున్న అప్పులు తీర్చలేక మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై సీహెచ్. రఘుపతి అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. పెంతల అనూష భర్త వెంకటేష్ (25) వృత్తిరీత్యా వ్యవసాయ కూలీ. సొంత ఇంటి కలను సహకారం చేసుకోవాలనే లక్ష్యంతో అప్పు తెచ్చుకొని గృహ నిర్మాణం చేపట్టింది. కాగా గృహ నిర్మాణానికి తెచ్చిన అప్పులు ఎక్కువ కావడంతో వాటిని తిరిగి చెల్లించలేక డిసెంబర్ 4 వ తేదీన ఇంట్లో ఎవరు లేని సమయంలో గడ్డి మందు సేవించినట్లు పేర్కొన్నారు. గమనించిన కుటుంబీకులు స్థానిక ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

కాగా మెరుగైన వైద్యం కోసం ఎంజీఎం కి తరలించారని తెలిపారు.. అనంతరం చికిత్స పొందుతూ ఆదివారం మరణించినట్లు వారు తెలిపారు. మృతురాలి తల్లి ఎవరిపై అనుమానం లేదని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో శవపంచనామ చేసి బంధువులకు మృతదేహాన్ని అప్పగించినట్లు వారు తెలిపారు.

డాక్టర్స్‌కాలనీలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-వరంగల్

బాలాజీ నగర్ వెల్ఫేర్ సొసైటీ, శ్రీ వరద వెంకటేశ్వర స్వామి భక్తి మండలి సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం సెకండ్ డాక్టర్స్‌కాలనీలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత వైద్యశిబిరాన్ని 12వ డివిజన్ కార్పొరేటర్ కావాటి కవిత రాజు యాదవ్ ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో 12 డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత రాజు యాదవ్, బాలాజీ నగర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు శ్రీరామ్ చంద్రశేఖర్, శ్రీవరద వెంకటేశ్వర ఆలయ చైర్మన్ సిరికొండ సురేష్ కుమార్, కిషన్‌రావు, సంతోష్ కుమార్, సోమనాథం, మంత్రి వెంకటరమణ, కాశెట్టి వేణు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన గుండా ప్రవీణ్ మనమరాలు నామకరణ మహోత్సవం ఆదివారం జరిగింది. ఈ వేడుకకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శంకర్ పాల్గొన్నారు.

ఎస్ఐని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట ఎస్ఐగా జక్కుల పరమేష్ ఇటీవల ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం కాంగ్రెస్‌పార్టీ మండల ప్రధాన కార్యదర్శి హింగెభాస్కర్, మాజీ సర్పంచ్‌లు ముక్కెర అనూష ప్రేమ్‌సాగర్, దేవనాడి మల్లాజీ, కాం గ్రెస్ జిల్లా నాయకులు చల్ల గోపాల్ రెడ్డి, ఎనరెడ్డి రవీందర్‌రెడ్డి, వంశీధర్ రెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

కాకతీయ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో..

శాయంపేట ఎస్ఐగా జక్కుల పరమేష్ ఇటీవల ఉద్యోగ బాధ్యతలు స్వీకరించగా శాయంపేట గ్రామానికి చెందిన కాకతీయ ఆటో యూనియన్ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు మారపల్లి కట్టయ్య, ఉపాధ్యక్షుడు దైనంపెల్లి నాగరాజు, నాయకులు బూర సంతోష్, సురేష్, భద్రయ్య, శ్రీకాంత్, సర్వర్, సాయి పాల్గొన్నారు.

చేనేత కార్మికుడి కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన చేనేతకార్మికుడు బాసాని కైలాసం అనారోగ్యంతో బాధపడు తూ ఇటీవల మరణించాడు. ఆది వారం వరంగల్ మాజీ కార్పొరేటర్ బాసాని శ్రీనివాస్ సందర్శించి కైలాసం చిత్రపటానికి పుష్పాంజలిఘటించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మాజీసర్పంచ్ కందగట్ల రవి,బాసాని లక్ష్మీనారాయణ, బాసాని సదాశివుడు, సామల రవీందర్, దిడ్డి ప్రభాకర్, బాసాని చంద్రమొగిలి పాల్గొన్నారు.

నగర ప్రజలకు అందుబాటులోకి పిస్తాహౌస్

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హైదరాబాదులో పేరు ప్రఖ్యాతలుగాంచిన పిస్తా హౌస్ బిర్యాని వరంగల్ నగర ప్రజలకుఅందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండలోని నయీంనగర్‌లో సీఎంఆర్‌షాప్ పక్కన నూతనంగా ఏర్పాటుచేసిన పిస్తాహౌస్‌ను ప్రారంభించారు.

నిర్లక్ష్యానికి గురవుతున్న గ్రంథాలయం..!

- సొంత భవనం లేక ఇక్కట్లు..?



నవతెలంగాణ-గూడూరు

చదువుల తల్లి ఒడి గ్రంథాలయానికి సమస్యల వలయంలో చిక్కుకుంది. అద్దె భవనంలో ఏళ్ల తరబడి కొనసాగుతున్నా ఎవరు పట్టించుకోనిపరిస్థితి నెలకొనడంతో గ్రంథాలయ నిర్వహణ చాలా ఇబ్బందిగా మారింది. ప్రభుత్వాలు మారుతున్నా, ప్రజాప్రతినిధులు మారుతున్నా గ్రంథాలయం వైపు కన్నెత్తిచూడని వైనం, సరస్వతీ నిలయం గ్రంథాలయం పరిస్థితిపై 'నవ తెలంగాణ' అందిస్తున్న ప్రత్యేక కథనం..

మండల కేంద్రంలో గ్రంథాలయం ఉండాలనే ఉద్దేశంతో 1986లో శ్రీలక్ష్మీ నారాయణస్వామి దేవాలయంలో గ్రంథాలయం స్థాపించారు. అప్పుడు గ్రంథాలయంలో ఆ ప్రాంతంలో కొంతకాలంగా కొనసాగించారు. 2016లో ఆ ప్రాంతం నుండి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో అద్దె భవనంలోకి మార్చారు. అప్పటినుండి ఇప్పటివరకు అదే అద్దె భవనంలో గ్రంథాలయం కొనసాగుతుంది. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు మారినా కూడా గూడూరు మండల కేంద్రంలో గ్రంథాలయానికి సొంత భవనం లేకపోవడంపై పట్టించుకునే నాథుడే కరువయ్యారు. రాజుల సొమ్ము రాళ్లపాలైనట్టు గ్రంథాలయ నిర్వహణ కొనసాగుతుంది. గూడూరు మండల కేంద్రంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అద్దె భవనంలో ఉన్నప్పటికీ రేకుల షెడ్డు కావడంతో వర్షాకాలం వస్తే గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు నవలలు తడుస్తున్నాయి. సుమారు 18 వేల పుస్తకాలు వివిధ పోటీ పుస్తకాలు, కథల పుస్తకాలు. నవలలు. గ్రంధాలు. రోజువారి అన్ని పేపర్లు అందుబాటులో ఉంటున్నాయి.

కాని గ్రంథాలయ భవనం లేకపోవడంతో చదివేందుకు మౌళిక వసతులు లేకపోవడంతో గ్రంథాలయానికి వచ్చే వారే కరువయ్యారు. గ్రంథాలయానికి సొంత భవన నిర్మాణం కావాలని లైబ్రరీ మెరుగు నరేష్ పలుమార్లు గ్రంథాలయ అధికారులు, కలెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధుల దష్టికి తీసుకువెళ్లారు.కాని ఎలాంటి కదలిక లేదు. సొంత భవన నిర్మాణానికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఎవరు పట్టించుకోకపోవడం గమనార్హం. ఒకప్పుడు గ్రంథాలయానికి మంచి ఆదరణ ఉండేది. కాని నేడు గ్రంథాలయం వైపు ఎవరూ కన్నెత్తి చూడకపోవడంతో రోజురోజుకు ఆదరణ పూర్తిగా కరువైంది ఇటీవల ఆగస్టు 20న రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్ గ్రంథాల యాన్ని సందర్శించి ఆశ్చర్యానికి గురయ్యారు.

సమస్యలన్నింటిని లైబ్రేరియన్ ద్వారా తెలుసుకొని సొంత భవన నిర్మాణానికి కృషి చేస్తానని, కలెక్టర్ తో మాట్లాడి స్థలం కేటాయించి భవన నిర్మాణానికి , గ్రంథాలయ అభివృద్ధికి కషి చేస్తానన్నారు.

గ్రంథాలయానికి తక్షణమే సొంత భవనం నిర్మించాలి :

భూక్య సురేష్.. టీవీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి



గ్రంథాలయానికి సొంత భవనం లేకపోవడం విడ్డూరం. తక్షణమే ప్రభుత్వం చొరవ చూపి సొంత భవనం నిర్మించాలి. గ్రంథాలయంలో వసతులను కల్పించాలి. మౌళిక వసతులు లేకపోవడం వల్ల గ్రంథాలయానికి ఎవరూ రాలేకపోతున్నారు. విద్యార్థులకు పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి ఉపయోగకరంగా ఉండే గ్రంథాలయం నేడు ఆదరణ కరువైంది. సొంత భవనం నిర్మించినట్లయితే అందరికీ అందుబాటులో ఉంటుంది.

సమస్యలపై అధికారుల దష్టికి తీసుకువెళ్లా :

లైబ్రరీ మెరుగు నరేష్, గూడూరు



గ్రంథాలయంలో పేరుకుపోయిన సమస్యలపై అధికారుల దష్టికి తీసుకువెళ్లాను. గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు ఉన్నప్పటికీ మౌళిక వసతులు లేకపోవడం ఇబ్బందిగా మారింది. త్వరగా సొంత భవనం నిర్మించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాను.

మిమిక్రీ కళకు ప్రపంచ గుర్తింపు తెచ్చిన నేరెళ్ల వేణుమాధవ్

వేణుమాధవ్ ట్రస్ట్ అధ్యక్షురాలు నేరెళ్ల శోభ వేణుమాధవ్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మిమిక్రి కళకు ప్రపంచ గుర్తింపును తెంచిన నేరెళ్ల వేణుమాధవ్ ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందారని నేరెళ్ల వేణు మాధవ్ కల్చర ల్ ట్రస్టు అధ్యక్షురాలు నేరెళ్ల శోభ పేర్కొన్నారు. పబ్లిక్‌గార్డెన్‌లోని కళా ప్రాం గణంలో నేరెళ్ల వేణుమాధవ్‌జయంతి, స్వరార్చన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ముందుగా నేరెళ్ల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించా రు. ట్రస్ట్ అధ్యక్షురాలు నేరెళ్ల శోభావేణుమాధవ్ మాట్లాడుతూ శ్రద్ధపెట్టి నేర్చుకుంటే మిమిక్రీఅందరికీసొంతమవుతుంద న్నారు. ట్రస్ట్ కార్యదర్శి అంపశయ్య నవీన్ మాట్లాడుతూ మిమిక్రీ కళను భవితరాలకు అందించాలన్నారు. అనంతరం మిమిక్రీ కళారారుడు శ్రీనివాసు డాక్టర్ వేరెళ్ల వేణుసూదన్ స్మారక పురస్కారం అందజేశారు. బత్తుల ఉపేందర్, నిశిత చేసిన మిమిక్రీ ప్రదర్శన ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమం లో మిమిక్రీ కళాకారుల సంఘం అధ్యక్షుడు జీవిఎస్. రాజు, సినీ, మిమిక్రీ కళాకారులు లోహిత్ కుమార్, మైమ్ మధు, సభ్యులు శ్రీనాథ్, రాధాకృష్ణ, గిరిజా మనో హర్ బాబు, వనం లక్ష్మీ కాంతారావు, పీవీ.మధన్, మోహన్, కొణతం కృష్ణ, రామ చంద్రమౌళి, పాటపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రైల్వే వంతెన పనులను వెంటనే పూర్తి చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఎం.చుక్కయ్య



నవతెలంగాణ-ఎన్జీఓస్ కాలనీ

వరంగల్-హైదరాబాద్ జాతీయ ప్రధాన రహదారిలోని రైల్వేవంతెన నిర్మాణాన్ని వెంటనే పూర్తిచేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఎం.చుక్కయ్య అన్నారు. ఫాతిమానగర్ లో సీపీఐ(ఎం) కాజీపేట మండల కమిటీ సమావేశం ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన చుక్కయ్య మాట్లాడుతూ తెలంగాణ రెండవ రాజధానిగా ఉన్న వరంగల్, హైదరాబాదును కలిపే వారధిగా ఫాతిమానగర్ రైల్వే బ్రిడ్జి ఉందని ఈ బ్రిడ్జి గుండా నిత్యం వేలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయని బ్రిడ్జి ఒకటే ఉండటం వలన ట్రాఫిక్‌నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ వంతెనపై ఏదైనా వాహనం ఆగిపోయిన ట్లయితే గంటలకొద్దీ వాహనాలు నిలిచిపోయి అత్యవసర పనుల మీద వెళ్లే ప్రజలకు, విద్యార్థులు, హాస్పిటల్స్‌కి వెళ్లే రోగులకు మహిళలు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గత ప్రభుత్వం రెండవ బ్రిడ్జిని ప్రారంభించి పూర్తి చేయకుండానే అధికారం కోల్పోయిందని, నేటి రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ బ్రిడ్జికి నిధులు విడుదల చేసి వెంటనే పూర్తి చేయాలన్నారు.

దర్గాలోని రైల్వే వంతెన నిర్మాణాన్ని ప్రారంభించి వదిలేసారని ఆ బ్రిడ్జిని వెంటనే పూర్తి చేయాలన్నారు. ఉత్తర, దక్షిణ భారతదేశాన్ని కలిపే కూడలిగా ఉన్న ఈ రైల్వే లైన్ల గుండా 200 వరకు వాణిజ్య, ప్రయాణికుల రైళ్లు నిత్యం రాకపోకలు సాగిస్తుంటాయని, రెండు లైన్లుగా ఉన్న ఈ రైల్వే ట్రాక్ ఇప్పుడు నాలుగు లైన్లుగా మారి నిత్యం వందలాది రైళ్లు ప్రయాణిస్తుంటే ఆ ప్రాంతం గుండా ప్రయాణించే స్థానిక, చుట్టుపక్క గ్రామాల ప్రజలు గేటు వేయడం వలన గంటలకొద్దీ నిలబడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.

అండర్ బ్రిడ్జీలకు నిధులు విడుదల చేసి వెంటనే పూర్తి చేసే విధంగా ప్రజా ప్రతినిధులు ప్రయత్నించాలని లేనిచో సీపీఐ(ఎం) కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) పార్టీ సభ్యులు పోతర బోయిన సర్వయ, బానోతు రమేష్, యాదవ్ సునీత, ఓరుగంటి రేఖ, తిక్క సాంబయ్య, శంకర్, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలి

- టీపీసీసీ అధికారి ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

న్యాయమైన సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల డిమాండ్‌లు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పీఆర్‌టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు, టీపీసీసీ అధికార గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల అన్ ఎయిడెడ్ ప్రవేట్ పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండ లో కేంద్రంలోని ఏకశిలా పార్కు ధర్నా చౌక్ వద్ద హనుమకొండ వరంగల్ జిల్లాల అధ్యక్షులు ఎండి.షఫీ, డి శ్రీధర్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె శిబిరాన్ని హర్షవర్ధన్ రెడ్డి సందర్శించి సంపూర్ణ సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా పాఠశాల విద్యాశాఖ లో బడుగు బలహీనవర్గాలు చదువుతున్న విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్న విషయం అందరికీ తెలిసిందేనని వారి సంక్షేమం కోసం వారు విద్యాశాఖలో విలీనం అయ్యే విధంగా రెండు దశాబ్దాలుగా కృషి చేస్తున్నానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అప్పటి టీపీసీసీ అధ్యక్షుని హోదాలో మీ సమస్యల పరిష్కారానికి మీకు ఇచ్చిన మాట ప్రకారం మీ సమస్యలు పరిష్కరించడానికి కట్టుబడి ఉన్నామని పేర్కొన్నట్లు తెలిపారు. మేముకూడా విద్యాశాఖలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను విలీనం చేయడానికి పలుమార్లు అభ్యర్థిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామన్నారు. వీలైనంత క్షణకాలంలో మీ సమస్యలు పరిష్కరించాలని మీరు విద్యాశాఖలో విలీనమయ్యే విధంగా ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ రావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ధర్మసాగర్, వర్ధన్నపేట, వేలేరు మండలాల కార్యవర్గ సభ్యులు సమ్మె శిబిరాన్ని సందర్శించి సమగ్రశిక్షా కాంట్రాక్టు ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవి నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలుపుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు మద్దతు పలికారు.

రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలు ఉద్యమించాలి

- బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వద్దకొండ వేణుగోపాల్ గౌడ్



నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలు ఉద్యమించాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వద్దకొండ వేణుగోపాల్‌గౌడ్అన్నారు. కేయూ బీసీ విద్యార్థి సంఘం నూతన కమిటీ ఎన్నిక ఆదివారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్‌హౌస్‌లో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కేయూ ఇంచార్జ్ ఆరేగంటి నాగరాజ్ అధ్యక్షతన కాకతీయ యూనివర్సిటీ బీసీవిద్యార్థి సంఘం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ దేశ జనాభాలో సగభాగానికిపైన ఉన్న బీసీల పట్ల అన్ని రాజకీయ పార్టీలు వివక్ష చూపిస్తున్నాయన్నారు.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కూడా బీసీల లెక్కలు తేల్చాలని అనేక మంది బీసీ నాయకులు ఉద్యమాలు చేస్తున్నప్పటికీ కేంద్రంలో ఉన్న ఏప్రభుత్వాలు పట్టించుకోవడం లే దన్నారు. జనాభా లెక్కలు లేని కారణంగా విద్యా ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు తగిన రిజర్వేషన్లు దక్కక అన్యాయానికి గురవుతున్నారని పేర్కొన్నారు. బీసీల జనాభా 60శాతం ఉన్నప్పటికీ విద్యా, ఉద్యోగ రంగాల్లో 27శాతం రిజర్వేషన్ మాత్రమే అమలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా కేవలం 22 శాతం రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయని వాపోయారు. రాష్ట్రంలో ఇప్పుడు చేస్తున్న బీసీల కులగణన తర్వాత వెంటనే ఏలాంటి అభ్యంతరాలు లేకుండా స్థానిక సంస్థలో 42శాతం రిజర్వేషన్ ఇచ్చి బీసీలకు న్యాయం చేయాలని అన్నారు. 60శాతం ఉన్న బీసీలు సంఘటితమైతే మన న్యాయమైన డిమాండ్లు సాధించుకోవచ్చని అన్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు కూడా మన రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రి కాకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. అన్ని పార్టీలు అగ్రవర్ణాల చేతిలోనే ఉన్నాయని అందుకే రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రి కాలేకపోతున్నాడని వాపోయారు. రాబోయే రోజుల్లో కచ్చితంగా బీసీల పార్టీ స్థాపించి, 2028సంవత్సరంలో జరిగే ఎన్నికల్లో రాష్ట్రానికి బీసీనే ముఖ్యమంత్రి చేసే విధంగా గ్రామస్థాయి నుండి బీసీలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తదనంతరం బీసీ విద్యార్థి సంఘం నూతన కమిటీని వద్దకొండ వేణుగోపాల్ గౌడ్ ప్రకటించారు. కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం ఇంచార్జ్‌గా ఆరేగంటి నాగరాజు, అధ్యక్షులుగా సుమన్‌రాజ్, ప్రధాన కార్యదర్శిగా జి.భీమన్న , కోశాధికారిగా రవితేజ, ఉపాధ్యక్షులుగా రతన్, కే గణేష్ , అజయ్‌సింగ్, సహాయ కార్యదర్శిగా కే సాంబరాజు, రాఘవేందర్, ఆర్గనైజ్ సెక్రటరీగా ఎస్.గణేష్, ఎగ్జిక్యూటివ్‌మెంబర్‌గా హర్షవర్ధన్‌ను ఎన్నుకున్నా రు. బీసీ విద్యార్థి సంఘం గౌరవ అధ్యక్షులుగా కాకతీయ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు, కాకతీయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చిర్ర రాజుగౌడ్ ఎన్నుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బీసీవిద్యార్థి సంఘము హనుమకొండ జిల్లా అధ్యక్షులు మడిశెట్టి నాగరాజు, బీసీ సంక్షేమ సంఘం హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు కురిమిళ్ల శ్రీనివాస్, రీసర్చ్ స్కాలర్స్ శంగారపు విష్ణు, పాషా, అభిరామ్, రాజ్‌కుమార్, శ్రీసాయి తదితరులు పాల్గొన్నారు.

సురక్ష(బీ) బీమాతో మహిళకు ధీమా



నవతెలంగాణ-కమలాపూర్

మహిళలు పొదుపు సంఘాల్లో చేరుతూ... ఆర్థికంగా ఎదిగేం దుకు బాటలు వేసుకుంటున్నారు. దీనివల్ల ఆర్థిక పరిస్థితులు మెరుగుప డుతున్నాయి. రుణాలు యంలో ఇబ్బంది పడకూడదనేది పేద రిక నిర్మూలన సంస్థ ఉద్దేశం. ఏదైనా కారణంతో సభ్యురాలు మతిచెందితే ఇబ్బందులు తలెత్తకూడదని.. స్త్రీనిధి ద్వారా బీమా పథకాన్ని అమలు చేస్తున్నారు. సభ్యురాలి భర్తకూ వర్తింపజేస్తున్నారు. రుణం ఇచ్చే సమయంలో ప్రీమియం మొత్తాన్ని వసూలు చేస్తున్నారు. ఈ పథకాలపై అవగాహన కల్పించాలని జిల్లా యంత్రాంగం కార్యాచరణ ప్రకటించింది.

రూ.2 లక్షల పరిహారం ...

సురక్ష(బి) పథకంలో 60 సంవత్సరాల వయసు వరకు బీమా సదుపాయం ఉంటుంది. ఆత్మహత్య మినహా ప్రమాదవశాత్తు భర్త రూ. 2లక్షలు పరిహారం చెల్లిస్తారు. ఈపథకంలో సభ్యులుగా చేరేందుకు ఏడాదికి రూ.230 చొప్పున ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. మూడేళ్ల ప్రీమియం ఒకేసారి చెల్లించవచ్చు. బీమా పథకంలో చేరిన వారు అంతర్జాలం నుంచే బాండ్పత్రాన్ని పొందే వెసులుబాటు కల్పించారు. బీమా ప్రీమియం చెల్లించే స్తోమతలేని వారికి స్త్రీనిధి నుంచి రుణంగా తీసుకునేందుకు అవకాశం ఉంది.

ఎవరు అర్హులంటే ....

మహిళా సంఘంలో సభ్యురాలై 18-60 ఏళ్లలోపు వయసు ఉండాలి. పథకంలో చేరేందుకు సభ్యురాలు ఇష్టంగాముందుకురావాలి. బీమా పథకానికి సభ్యురాలు నిర్ణీత రుసుం చెల్లించాల్సి ఉంటుంది.

దరఖాస్తు విధానం ...

గ్రామైక్య సంఘం వీవోఏ ద్వారా స్త్రీనిధి ద్వారా అమలు చేస్తున్న సురక్ష (బి) పథకానికి దరఖాస్తు చేసుకోవాలి. వయసును తెలియజేసే ధ్రువపత్రం, ఆధార్, ఓటరు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, పాస్‌పోర్టులలో ఏదైన ఒక గుర్తింపు కార్డును జతచేసి దరఖాస్తు చేయాలి.

పథకాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి



స్త్రీనిధి రుణం ద్వారా అమలుచేస్తున్న సురక్ష(బి) పథకాన్ని మహిళా సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలి. మహిళా సంఘాల సభ్యులకు సురక్ష బీమా పథకం ఉండగా. వారి భర్త కోసం సురక్ష (బి) పథకాన్ని తీసుకొచ్చారు. బీమాపథకంతో దంపతులిద్దరూ ధీమాగా ఉండవచ్చు. సభ్యులందరూ చేరేలా అవగాహన కల్పిస్తాం.

– మహేందర్, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ కమలాపూర్

సమాజ స్పృహ మెండుగా ఉన్న కవి కార్తీక రాజు

'అలికిడి' పుస్తక పరిచయ సభలో ఆచార్య బన్న అయిలయ్య





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రచయితల సంఘం హనుమకొండ-వరంగల్ జిల్లాల శాఖ ఆధ్వర్యంలో యువకవి, గాయకుడు కార్తీక రాజు రచించిన 'అలికిడి' కవితా సంపుటి పుస్తక పరిచయ సభ హనుమకొండలోని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ హైస్కూల్‌లో ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రముఖ కవి బిల్ల మహేందర్ మాట్లాడుతూ కార్తీక రాజు ఒక కొత్త గొంతుకతో సమాజంలోని అసమానతల పట్ల తన కవిత్వాన్ని వెలువరించడం ఆశించదగ్గ పరిణామం అన్నారు. ప్రముఖ కవయిత్రి గట్టు రాధిక పుస్తకాన్ని పరిచయం చేస్తూఈ కవితలు సమాజంతో అల్లుకున్న భావోద్వేగాల సందడని, ఇందులోని కవితా వస్తువులను గమనిస్తే కవి కార్తీక రాజు తను గమనించే ఏ సమస్యను వదిలిపెట్టలేదని, ఇది తన మొదటి పుస్తకమే ఐనా తన అభ్యసనంతో, పరిశీలనతో మంచి కవిత్వాన్ని అందించాడని అన్నారు. మరో అతిథు లుగా హాజరైన తెరసంఅధ్యక్షులు పొట్లపల్లి శ్రీనివాసరావుమాట్లాడుతూ పసిపాప నవ్వినట్లు, పండుముసలి నవ్వినట్లు, ఒకటి ఎరుక లేక, ఒకటి ఎరుకతోని ఈ రెండింటి మధ్య చూస్తున్న జీవితాలను, బతుకు తండ్లాటను ఒడిసిపట్టే ఆరాటం ఈ కవిత్వంలో కనిపిస్తుందన్నారు. నెల్లుట్ల రమాదేవి మాట్లాడుతూ కవి తనచుట్టూ ఉన్న సమాజం లోని వైరుధ్యాలను, వేదనను, సంఘటనలను చూసి చలించి, జ్వలించి కవితాక్షరమైనాడన్నారు.

ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య బన్న అయిలయ్య మాట్లాడుతూ అస్తిత్వవాద స్పృహ, చారిత్రక దృక్పథం, స్త్రీలపట్ల గౌరవం, బాల్య జ్ఞాపకాలతో ఈ కవిత్వంలో కవి పలవరిస్తున్నాడని అన్నారు. తెలంగాణ సాహితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అనంతోజు మోహనకృష్ణ మాట్లాడుతూ కార్తీక రాజు కవిత్వంలో ఒక ఆవేదన, ఒకసంఘర్షణ, ఒక సహానుభూతి, ఒక అస్తిత్వ పతాకం ఉన్నాయన్నారు. తెలంగాణ సాహితి, నవతెలంగాణ దినపత్రిక యువతరానికి ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. ఈ ఏడాది సాహిత్య సృజనలో యువతరానిదే పెద్దపీట అన్నారు. సభలో డాక్టర్‌చింతం ప్రవీణ్ మాట్లాడారు.

ఈ సమావేశంలో బీవీఎన్.స్వామి, తాడిచెర్ల రవి, దేశిని శ్రీధర్, చందర్ రావు, నాగబెల్లి జితేందర్, మంథని శంకర్, అరవింద్ ఆర్య, రక్షిత్, పల్లేరు వీరస్వామి, రామా రత్నమాల, అన్వర్, అస్నాల శ్రీను, నిధి, వాణి దేవులపల్లి, పాము భాస్కర్, సోమయ్య, అంజనీ దేవిలతో పాటు కార్తీక రాజు స్నేహితులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

వామపక్ష, లౌకిక పార్టీలు ఐక్య పోరాటాలు చేయాలి



నవతెలంగాణ-హాసన్‌పర్తి

వామపక్ష, లౌకిక పార్టీలు ఐక్య పోరాటాలు జరిపి అభివృద్ధి నిరోధక బీజేపీ పార్టీని తరిమి కొట్టాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు అన్నారు.హసన్ పర్తి మండలం ఎల్లాపూర్‌లో తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు సిపిఐ పార్టీ ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆదివారం కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి నేదునూరి రాజమౌళి అధ్యక్షత వహించారు.సమావేశమునకు ముఖ్యఅతిథిగా తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు హాజరై మాట్లాడుతూ దేశంలోని వామపక్ష పార్టీలు లౌకిక పార్టీలు ఐక్య పోరాటాలు నిర్వహిస్తూ అభివద్ధి నిరోధక భాజపాను ప్రజల నుండి తరిమికొట్టాలన్నారు .వీరోచిత పోరాటాలు చేసి స్వాతంత్ర్యాన్ని సాధించడం జరిగిందని స్వతంత్ర పోరాటంలో సీపీఐ పార్టీ గణనీయ పాత్ర నిర్వహించిందన్నారు. అనంతరం అధికార మార్పిడి జరిగినప్పటికీ పేద ప్రజలకు న్యాయం జరగాలన్నా, ప్రజాస్వామ్యం రక్షించబడాలన్నా, లౌకిక ప్రజాతంత్రశక్తుల బలం పెరగాలన్నారు .దేశంలో ఎన్నికలు ధన సామ్యంగా మారాయి అని ఆవేదన చెందారు. ఒకే దేశం, ఒకే ఎన్నిక, ఒకే పార్టీ ప్రజాస్వామ్యానికి ప్రమాదకర మన్నారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా సిపిఐ కార్యదర్శి కర్రె బిక్షపతి , మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, మహిళా సమితి రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ మండ సదాలక్ష్మి, సిపిఐ సీనియర్ నాయకులు మోతే లింగారెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షులుషేక్‌బాబు, బీసీ హక్కులనేత వీరబోయిన తిరుపతి,మాజీ సర్పంచులు పాడి రామకృష్ణారెడ్డి, దేవనబోయిన కుమారస్వామి, మాజీ ఎంపిటిసి కలవచెర్ల సుదర్శన్, సిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంఘ అభివృద్ధికి సభ్యుల తోడ్పాటు అవసరం



నవతెలంగాణ-హసన్‌పర్తి

పరపతి సంఘ అభివృద్ధికి సభ్యుల తోడ్పాటు అవసరమని ఉద్యోగుల పరపతి సంఘం అధ్యక్షుడు తంగళ్లపల్లి కుమారస్వామి అన్నారు. హసన్‌పర్తి ఉద్యోగులు, ఇతరుల పరపతి సహకారసంఘ, లిమిటెడ్ అధ్యక్షులుగా తంగళ్ళపల్లి కుమారస్వామితోపాటు కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివా రం హసన్‌పర్తి మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో పరపతి సహకార సంఘ మాజీ అధ్యక్షులు శీలం యాదగిరి ఆధ్వర్యంలో వార్షిక మహసభను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో ఎన్నికైన కు మారస్వామి మాట్లాడుతూ తన హయాంలో సహకార సంఘ అభివద్ధికి నిరంతరంగా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఎల్లప్పుడూ సభ్యులకు అందుబా టులో ఉంటూ, ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తూ, అందరి మన్ననల ను పొందుతానని తెలిపారు.తమపై నమ్మకం ఉంచి కమిటీని ఎకగ్రీవం గాఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ ఎన్నికల్లో గౌరవ అధ్యక్షులుగా కాజీపేట వెంకట్రాం నరసయ్య, ఉపాధ్యక్షులుగా వెలుగేటి రాజిరెడ్డి ,ప్రధాన కార్యదర్శిగా గూడూరు లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శిగా పప్పుల సదానందం, కోశాధికారి పాపిశెట్టి వెంకటేశం , కార్యవర్గ సభ్యులుగా వైనాల విజయ, పోతరాజు సారంగం, వేలిసోజు బ్రహ్మాచారి, వెంగళ శ్రీనివాసు, గోపరాజు కుమారస్వామి, గుడి కందుల కనక స్వామి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ఆకుతోట రమేష్ వ్యవహరించారు ఈ కార్యక్రమంలో మమ్మద్‌ఖాజా, నయీముద్దీన్, గుండమీది రవీందర్, శీలం సారయ్య పాటు 140 మంది సభ్యులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో అకాల మరణం పొందిన కుటుంబాలకు రూ.10వేలు ఇవ్వాలని తీర్మానం చేశారు.

రిటైర్డ్ టీచర్ ఓదేలుకు ఘన సన్మానం

నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేసి విశేషమైన సేవలందించి పదవి విరమణ పొందిన వేల్పుల ఓదేలును హసన్ పర్తి మండల కేంద్రంలో ఉద్యో గులు ఇతరుల సహకార పరపతి సంఘ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆదివారం మండల కేంద్రంలోని సహకార సంఘ వార్షిక సర్వసభ్యసమావేశాన్ని నిర్వహించారుతమ కాలపరిమితిలో విశేషమైన సేవలందించి పదవివిరమణ పొందిన ఉద్యోగులను అభినందించారు. పదవీ విరమణ పొందిన తమ సంఘ సభ్యులు భవిష్యత్తులో కూడా సంఘ అభి వృద్ధికి కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి గుడూరు లక్ష్మీనారా యణ, గౌరవ అధ్యక్షులు కాజీపేట వెంకట్రాంనరసయ్య, పి.సదానందం, కోశా ధికారి పాపిశెట్టి వెంకటేశం, సభ్యులు వై.విజయ, పి.సారంగం, జి.కనకస్వా మి, ఖాజా నయీమొద్దీన్, శీలం సారయ్యతో పాటు తదతరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు అభిరామ్ ఎంపిక



నవతెలంగాణ-గణపురం

తుక్కుగూడలోని మహేశ్వరంలో ఆదివారం సీఎం కప్-2024లో భాగంగా జిల్లాస్థాయి సైక్లింగ్ పోటీలు నిర్వహించారు. గణపురం మండల కేంద్రానికి చెందిన పసునూటి అభిరామ్ అండర్-16 విభాగంలో 10 కిలోమీటర్ల సైకిలింగ్ పోటీలో పాల్గొని ఉత్తమ ప్రదర్శన కనపరిచి రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. ప్రస్తుతం అభిరామ్.. ఆదర్శ మోడల్ పాఠశాల 8వ తరగతి చదువుతూ ఆటలో ఉత్తమ ప్రదర్శన కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంతో ఉపాధ్యాయులు, తోటి మిత్రులు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేసి అభిరామ్‌ను అభినందించారు.

విద్యుద్ఘాతంతో యువరైతు మృతి



నవతెలంగాణ-మంగపేట

ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌కు గురై యువ రైతు మృతి చెందిన సంఘటన ఆదివారం ములుగు జిల్లా మంగపేట మండలం లోని కోమటిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కోమటిపల్లి గ్రామానికి చెందిన జువ్వాజి రామకృష్ణ(26) ఆదివారం ఉదయం ఆయన వరి పొలానికి నీరు పెట్టేందుకు వెళ్ళాడు. కాగా మోటారు పని చేయకపోవడంతో విద్యుత్ కనెక్షన్‌ను సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు రామకృష్ణ చేతికి తగిలి అక్కడికక్కడే మృతిచెందినట్టు స్థానికులు తెలిపారు.

యువత క్రీడల్లో రాణించాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- క్రీడాకారులకు బహుమతులు అందజేత



నవతెలంగాణ-చిట్యాల

నేటి యువత క్రీడల్లో రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల క్రీడాకారులకు సంక్రాంతి సందర్భంగా మండల కేంద్రానికి చెందిన క్రీడాకారులు వేల్పుల రాజ్ కుమార్, మాటూరి లవన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేశారు. గత ఐదు రోజుల నుండి క్రీడల నిర్వహణ జరుగుతుంది ఆదివారం క్రీడోత్సవాలకు ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత తమ క్రీడా నైపుణ్యాన్ని పెంచుకొని గ్రామ మండల జిల్లా రాష్ట్ర స్థాయిలో ఎదగాలంటే కష్టపడాలని అన్నారు. క్రీడాకారులు సంయమనం పాటించి తమ క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకొని జీవితంలో రాణించాలని అన్నారు. ప్రథమ బహుమతి చిట్యాల మండలంలోని గర్మిళ్లపల్లి, క్రీడాకారులు గెలుచుకున్నారు. ద్వితీయ బహుమతి చిట్యాల గ్రామ క్రీడాకారులు గెలుపొందడం జరిగింది. వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా మెమొంటోలు అందజేశారు. క్రీడాకారులకు ప్రథమ, ద్వితీయ, గెలుపొందిన క్రీడాకారులకు, టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, ఎండీ రాజ్ మహమ్మద్, మొదటి బహుమతి రూ.10116, రెండవ బహుమతి రూ.5016 అందించారు, క్రీడాకారులను ప్రోత్సహించి నగదు బహుమతి అందజేసినందుకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గాజర్ల అశోక్, మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్ల్ పర్సన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీలు పులి తిరుపతిరెడ్డి, ఓరం సమ్మయ్య జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య ప్రధాన కార్యదర్శి మధు వంశీకృష్ణ, పీఏసీఎస్ మాజీ సీఈవో గుండెకారి శ్రీనివాసరావు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆల్లకొండ కుమార్ టౌన్ మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కామిడి రత్నాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు

- మ్యాచర్ వచ్చిన ధాన్యం కాంటాలు
- ఇప్పటికే రూ.14.58కోట్లు చెల్లింపు
- తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 13 వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ముమ్మరంగా కొనుగోళ్ల నిర్వహిస్తున్నట్లుగా తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య పేర్కొన్నారు. ఆదివారం పీఏసీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని 13 కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికే 715మంది రైతుల నుంచి 62,899 క్వింటాళ్ల ధాన్యం విక్రయించినట్లుగా 615 మంది రైతులకు చెందిన 54,620 క్వింటాళ్ల ధాన్యం సొమ్ము రూ. 14,58,44,320 కోట్లు రైతుల ఖాతాల్లో జమైనట్లుగా,ఇంకా 22,000 క్వింటాళ్ల ధాన్యం సేకరించునట్లుగా వివరించారు.

నవతెలంగాణ కథనానికి స్పందించిన చైర్మన్..

మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతుల ఆరోపించిన విషయం తెలిసిందే. అయితే ఆదివారం నవతెలంగాణ దినపత్రికలో 'ధాన్యం కొనుగోలు ఆలస్యం' అనే కథనానికి పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య స్పందించారు. కొనుగోలు కేంద్రాన్ని సందర్శించాలని పీఏసీఎస్ సిబ్బందిని ఆదేశించగా మ్యాచర్ వచ్చిన ధాన్యం లేదని మ్యాచర్ వచ్చిన ధాన్యం నిలువ ఉంచమని తెలిపారు. ఇప్పలపల్లి కొనుగోలు కేంద్రంలో ఇప్పటి వరకు 20మంది రైతుల వద్ద 13,82 క్వింటాళ్ళ ధాన్యం విక్రయించిన ట్లుగా తెలిపారు. ఇందులో 16మంది రైతు లకు చెందిన 932 క్వింటాళ్ల ధాన్యం సొమ్మును చెల్లించినట్లుగా తెలిపారు. మ్యాచర్ వచ్చి, వ్యవసాయ అధికారులు టోకెన్ ఇచ్చి న వెంటనే కొనుగోలు చేయడం జరు గుతుం దని వారు తెలిపారు.





గడువులోపు సర్వే పూర్తి చేయాలి

- ఎంపీడీవో భాస్కర్

నవతెలంగాణ-గణపురం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను అనుకున్న సమయంలో పూర్తిచేయాలని ఎంపీడీవో భాస్కర్ అన్నారు. ఆదివారం బుద్ధారం, గణపురం, సీతారాంపురం గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సర్వే తప్పులు లేకుండా జాగ్రత్తగా చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలందరూ అధికారులకు పూర్తిగా సహకరించి వారు అడిగిన పత్రాలను ఇవ్వాలన్నారు. దూర ప్రాంతంలో ఉన్న ప్రజలు వచ్చి తమ సర్వేను చేయించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఏపీవో రాజు, టీఏలు శ్రావణ్‌కుమార్, నవ్య, రాజశ్రీ, పంచాయతీ కార్యదర్శి హేమంత్, విజేందర్, దివ్య, సీసీ బాబా, ఫీల్డ్ అసిస్టెంట్ సారంగం శ్రీదేవి, కారోబార్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయానికి రూ.5016 విరాళం



నవతెలంగాణ-మహదేవపూర్

సీనియర్ జర్నలిస్ట్ వేముల బోర్రాజు అన్న కీర్తిశేషులు వేముల శ్రీశైలం కు మారులు వేములగౌతం వేముల గౌరవ్(సాఫ్ట్‌వేర్) గారేపల్లి ధర్మశాస్త్ర దేవాలయానికి దీప, ధూప, నైవేద్యానికి రూ.5016 ఆదివారం సమర్పించారు, కాగా దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు వారిని అభినందించారు.

మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ



నవతెలంగాణ-గణపురం

మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన మచ్చుల బద్రయ్య కూతురు ఇటీవల మృతిచెందింది. ఆదివారం బాధిత కుటుంబానికి వన్ వరల్డ్ వన్ యూనియన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ చేశారు. యువత తరుపున గ్రామంలోని నిరుపేద కుటుంబలకీ ఎల్లవేళలా సహాయం చేయడానికి ముందుంటామని తెలిపారు.

నూతన క్యాలెండర్-2025 ఆవిష్కరణ

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండల కేంద్రంలోని పోలిస్ స్టేషన్‌లో ఆదివారం ఒక దినపత్రిక క్యాలెండర్‌ను ఎస్ఐ పవన్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలకు శుభాలు జయాలు, సిరిసంపదలతో, ఆయురారోగ్యాలు కలగాలని మనస్ఫూర్తిగా కోరారు. ఈ పత్రిక మరింత ముందుకు వెళ్లాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ షఫీ, భాస్కర్, శేఖర్ పాల్గొన్నారు.



రెడ్డి సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని రెడ్డి సంక్షేమ సంఘం మండల శాఖ పీఎస్ఆర్ గార్డెన్ సోమలగడ్డ క్రాస్ నందు సూది రెడ్డి జనార్దన్ రెడ్డి మండల కమిటీ అధ్యక్షులు అధ్యక్షతన ఆదివారం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రెడ్డి జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల కేశవరెడ్డి, జిల్లా అధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు కొమురెల్లి భూమిరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు రెడ్డి సంధ్యారెడ్డి హాజరయ్యారు. పెండ్యాల కేశవరెడ్డి మాట్లాడుతూ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి అంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, దేవరపల్లి మల్లారెడ్డి, చింతల లింగారెడ్డి, మట్ట వెంకట పాపిరెడ్డి మిరియాల యాదగిరి రెడ్డి, బురెడ్డి మధుసూదన్ రెడ్డి, మహిళా అధ్యక్షులు గోలి వినోద, అంకిరెడ్డి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

'నవతెలంగాణ' ప్రజల పత్రిక : టీవీఆర్ సూరి



నవతెలంగాణ-మంగపేట

నవతెలంగాణ పత్రిక ప్రజల పత్రిక అని మంగపేట ఎస్సై టీవీఆర్ సూరి అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలోని పోలిస్ స్టేషన్‌లో నవ తెలంగాణ-2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా సమస్యలపై తన కలంతో గళం విప్పే ఏకైక పత్రిక నవతెలంగాణ అని కొనియాడారు. ప్రగతిశీల భావాలతో సామాజిక బాధ్యతతో పనిచేసే నవతెలంగాణ ప్రజా సమస్యలపై స్పందించి వాటి పరిష్కారం కోసం పనిచేస్తుందని అన్నారు. కర్షకులు, కార్మికులు, ప్రజల హక్కుల పరిరక్షణకు పోరాటాలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది, గౌడ సంఘం జిల్లా నాయకుడు పూజారి రాజు, లియో ఫ్లెక్స్ వంగరి విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

'వైన్ షాప్'ను ఎక్సైజ్ అధికారులు తనిఖీ



నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం లోని మేడారం సమ్మక్క సారక్క మైత్రి వైన్‌షాప్‌ను ఎక్సైజ్ అధికారులు ఆదివారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. వైన్స్ బాటిల్లను, రికార్డులను పరిశీలించారు. ములుగు ఎక్సైజ్ సీఐ సుధర్ మాట్లాడుతూ కొత్త సంవత్సరం డిసెంబర్ 31 వస్తున్నందున షాపులో తనిఖీ నిర్వహించామని, వైన్స్ షాపులో రికార్డులు, వైన్ బాటిల్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నూతన సంవత్సర సందర్భంగా కల్తీమద్యాన్ని విక్రయించరాదని సూచించారు. వేరే రాష్ట్రాల నుండి కల్తీమద్యం తీసుకురాకూడదని బెల్ట్ షాపులో యజమానులకు హెచ్చరించారు. ఆయన వెంట ఎక్సైజ్ అధికారులు, బ్రాండ్ షాప్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ముస్లిం మైనారిటీలు హక్కుల కోసం ఉద్యమించాలి

- ఆవాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ అబ్బాస్



నవతెలంగాణ-గోవిందరావుపేట

ముస్లిం మైనారిటీలు తమ హక్కుల కోసం ఉద్యమించాలని అవాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అబ్బాస్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని పస్రా గ్రామంలో పీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ముస్లిం మైనార్టీల సమస్యలు హక్కులపై అవగాహన సదస్సు ఎండి గఫార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా ఎండీ అబ్బాస్ హాజరై మాట్లాడారు. దేశంలో ముస్లింల పై దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. మసీదుల్లో శివలింగాలు ఉన్నాయని అనడం హాస్యాస్పదమని అన్నారు. మత విశ్వాసాలను పరిగణలోకి తీసుకొని 1991 చట్టం ప్రకారం పురాతన కట్టడాలను ముట్టుకోవడానికి వీలులేదని చెబుతున్న మతోన్మాద శక్తులు దానిని బేఖాతర్ చేస్తూ చట్టాన్ని ధిక్కరిస్తున్నారని విమర్శించారు. ముస్లింలు ఆర్థికంగా సామాజికంగా వెనకబడి ఉన్నారని తెలిపారు. ముస్లింల అభివృద్ధికి సచార్ కమిటీ చేసిన సిఫారసులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మైనారిటీలు ఆర్థికంగా అభివృద్ధి కావడం కోసం ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కార్పొరేషన్ ద్వారా అందించి సహకరించాలని కోరారు. మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో తమ పిల్లలు చదివించుకోవాలని మనకున్న అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ముస్లిం మైనారిటీలు ఐక్యత ద్వారానే హక్కులు సాధించుకోగలరని అన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరు మైనారిటీ సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆవాజ్ సంఘం ములుగు జిల్లా కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అవాజ్ సంఘం జిల్లా నాయకులు ఎస్డి యాసీన్ ఘోరి (అంజద్), ఎండీ గఫార్‌ఖాన్, ఎండీ సిరాజుద్దీన్, ఎస్కే జానీ, మహమ్మద్ అప్రోజ్, ఎండి అబ్దుల్ రహీం, ఎండీ గఫూర్, ఎండీ దావూద్, హాజీ, అక్బర్ పాషా, ఎండీ సాజిద్ ఖాన్, ఎస్కే నసీం, సద్దాం హుస్సేన్, ఎండీ ఇబ్రహీం ఖాన్, ఎండీ సలీం, ఎండీ ఫెరోజ్, ఎండీ అజ్గర్ల పాషా, ఎస్‌డీ సల్మాన్, ఎండీ ఇలియాస్, ఎస్‌డీ పజల్, ఎస్‌డీ హుస్సేన్, ఎండీ రియాజ్, ఎండీ షరీఫ్ పాల్గొన్నారు.

జ్ఞాన దినోత్సవ గోడపత్రిక ఆవిష్కరణ



ములుగు జిల్లా స్వేరో అధ్యక్షులు వావిలాల కిషోర్ కుమార్

నవతెలంగాణ - ములుగు

చదువుల తల్లి సావిత్రిబాయి జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న జ్ఞాన దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం ములుగు జిల్లా కేంద్రం లోని పోలిస్ స్టేషన్‌ల సంబంధిత గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా స్వెరోస్ అధ్యక్షులు వావిలాల కిషోర్ కుమార్ మాట్లాడుతూ జ్ఞాన దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ముఖ్య అతిథిగా స్వేరో రాష్ట్ర కో-కన్వీనర్ బొట్ల ప్రశాంత్ స్వేరో, స్థానిక ఎస్ఐ ఎమ్మాన్యువెల్ పాల్గొని గోడపత్రిక ఆవిష్కరించారు. స్వేరో జిల్లా ప్రధాన కార్యదర్శి రవితేజ, జిల్లా నాయకులు పడిదల మహేందర్, సాగర్, యాకూబ్ పాషా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులే మూల స్తంభాలు

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త కుమారస్వామి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆదర్శవంతమైన సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు మూలస్థంబాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త కుమారస్వామి అన్నారు. ఆదివారం నల్లగొండలో జరుగుతున్న రాష్ట్ర విద్యావైజ్ఞానిక రాష్ట్ర ఆరవ మహాసభలలో జిల్లా కమిటీ నుండి పాల్గొని అందరి భాగస్వామ్యంతో రేపటి పౌరులను తీర్చిదిద్దే ఆశయంతో పని చేయాలని ప్రజా ప్రతినిధుల సభలో పాల్గొని సూచించారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర విద్య వైజ్ఞానిక రాష్ట్ర మహాసభలకు ప్రతినిధులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త కుమారస్వామి, జిల్లా కార్యదర్శులు గ్లోరీరాణి, రమేష్, రామయ్య సునిల్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

- మంత్రి శ్రీధర్‌బాబుకు కాంగ్రెస్ నాయకుల వినతి



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఇప్పలపల్లి గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోడారి చిన మల్లయ్య, శనిగల శ్రావణ్ కోరారు. ఆదివారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు హైదరాబాద్ మినిస్టర్ క్వాటర్స్‌లో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సాలేపల్లి బీటీ రోడ్డు నుంచి బొమ్మారపు వాగు లింక్ కలుపుకొని కేశారంపల్లి బీటీ రోడ్డు వరకు సీసీ రోడ్డు, కేశారంపల్లి సీసీ రోడ్డు నుంచి పంట పొలాల మీదుగా మానేరు వరకు రైతుల, ఎడ్లబండ్లు, ట్రాక్టర్ల రవాణా సౌకర్యం కోసం మెటల్ రోడ్డు, అలాగే గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు ఇరుకు పోచయ్య, పాల్గొన్నారు.



సీఆర్‌టీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నరసింహ రావు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

సీఆర్‌టిలకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రతినెల జీతాలు చెల్లించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు తెలిపారు. మండల కేంద్రంలోని ఐటిడిఎ కార్యాలయం ముందు ఏడు రోజులుగా సిఆర్‌టిల సమ్మె కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఆదివారం లక్ష్మీ నరసింహారావు సమ్మెలో పాల్గొని సీఆర్‌టిలకు పూర్తి సంఘీభావాన్ని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఆర్‌టిల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. వారికి జీతాలు ఇవ్వడం లేదంటే ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యంగా ఉందో తెలుస్తుందన్నారు. అందరు ఉద్యోగులతో సమానంగా మహిళలకు ప్రసూతి సెలవులను ప్రకటించాలన్నారు. హెల్త్ కార్డులను ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించకుంటే మా పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ గోవిందనాయక్, మండల అధ్యక్షుడు సునీల్ కుమార్, నాయకులు అశోక్, సంతోష్, పోశాలు పాల్గొన్నారు.

టీడీపీ మాజీ ఎమ్మెల్యే బోజరావు వర్ధంతి

నవతెలంగాణ -తాడ్వాయి

ములుగు నియోజకవర్గ టీడీపీ మాజీ ఎమ్మెల్యే చర్ప బోజారావు 25 వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన స్వగ్రామం ఊరట్టంలో వివిధ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి పెద్ద కుమార్తె, మాజీ ఎంపీపీ గొంది వాణిశ్రీ, వారి అల్లుడు మాజీ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ గొంది సత్యనారాయణ మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే చర్ప బోజారావు ఆదర్శాలు ఆచరణీయమని, ప్రజలలో ఆయన చిరస్మరణీయుడని పేర్కొన్నారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వారి బంధువులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మండల కేంద్రంలో ఆదివారం ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు సాదు రాకేష్ ఎస్ఎఫ్ఐ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం రాకేష్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 1970లో కేరళ రాష్ట్రంలో త్రివేంద్ర ప్రాంతంలో డిసెంబర్ 29 నుండి 30 వరకు కార్యరూపం దాల్చిందన్నారు. నాటి నుండి నేటి వరకు విద్యార్థుల సమస్యలు, హక్కుల కోసం నిరంతరం పోరాటాలు కొనసాగిస్తోందన్నారు. ఎస్ఎఫ్ఐ అంటేనే పోరాడే తత్వమని అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో యూనివర్సిటీ ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ గెలుస్తూ వస్తుందన్నారు. పోరాటం నినాదంతో స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం అనే లక్ష్యంతో ముందుకు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ, మండల అధ్యక్ష, కార్యదర్శులు ముక్కెర ధనుష్, బట్ట స్వామి, సోడి అశోక్, కుమ్మరి నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ- తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ గ్రామానికి చెందిన ఫయాజ్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం బాధిత కుటుంబానికి మృతుడి క్లాస్మేట్స్ 2009 బ్యాచ్‌కు చెందిన తోటి మిత్రులు రూ.25వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భం గా పూర్వ విద్యార్థులు సదాశివచారి, పదవ తరగతి విద్యార్థులు మాట్లాడుతూ.. ఫయాజ్ కుటుంబానికి అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమలో పాఠశాల ఉపాధ్యాయులు జవహర్ లాల్, పూర్వ విద్యార్థులు దేశోజు రాజు- సౌందర్య, తుర్గ హరీష్, చేబ్రోలు సంతోష్, చెల్ల మహేష్, పులి మహేష్, దుర్గ స్వామి, రాజు, శెట్టిపల్లి రాము, సందీప్, కిరణ్, తేజ, రాజు, మేడిశెట్టి ప్రియాంక, నాగ బిందు, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
4
జనగామ
సోమవారం | డిసెంబర్ 30, 2024 | www.navatelangana.com

మహిళకు ఆశ్రయం కల్పించిన 'సఖి'

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

దారితప్పి జనగామ రైల్వే స్టేషన్ కు చేరుకున్న ఓ మతిస్థిమితం లేని మహిళకు, ఆమె కుమారునికి స్థానిక సఖి కేంద్రం ప్రతినిధులు, సిబ్బంది ఆశ్రయం కల్పించి రెండురోజుల తర్వాత వారి కుటుంబ సభ్యులను పిలిపించి అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. దారి తప్పి మతిస్థిమితం లేని ఓ మహిళ తన తొమ్మిది సంవత్సరాల కుమారినితో కలిసి ఈనెల 27న జనగామ రైల్వే స్టేషన్లో దిగింది. ఆమెకు ఇక్కడి భాష రాని విషయాన్ని గమనించిన కొంతమంది తోటి ప్రయాణికులు అక్కడే ఉన్న రైల్వే పోలీసులకు సదరు మహిళను అప్పగించారు. రైల్వే పోలీసుల ద్వారా సమాచారం అందుకున్న స్థానిక శాంతిభద్రతల పోలీసులు పట్టణ సమీపంలోని సఖి కేంద్రం అధికారులకు సమాచారాన్ని అందించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఫ్లోరెన్స్ ఆదేశాల మేరకు సఖి కేంద్రం నిర్వాహకురాలు రేణుక, ఇతర సిబ్బంది హుటాహుటిన రైల్వే స్టేషన్ లోని రైల్వే పోలీస్ స్టేషన్ కు వెళ్లి మహిళను ఆమె కుమారుడిని సఖి కేంద్రానికి తీసుకెళ్లి ఆశ్రయం కల్పించారు. ఒడిస్సాలోని వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పిలిపించి ఆదివారం మహిళను, ఆమె కుమారున్ని కుటుంబ సభ్యులతో ఒడిస్సా వెళ్లే రైలును స్థానిక రైల్వే స్టేషన్లో ఎక్కించి క్షేమంగా పంపించారు. ఈవిషయమై బాధిత మహిళా కుటుంబ సభ్యులు సఖి కేంద్రం నిర్వాహకులకు కతజ్ఞతలు తెలిపారు.

ఆత్మరక్షణ కోసం కరాటే దోహదం

- న్యూ స్టార్ కుంగ్ ఫు అకాడమీ ఫౌండర్ ఎండీ.సలీంపాషా



నవతెలంగాణ-పాలకుర్తి

ఆత్మ రక్షణ కోసం విద్యార్థిని విద్యార్థులకు కరాటే దోహదపడుతుందని న్యూ స్టార్ కుంగ్ ఫు అకాడమీ ఫౌండర్ ఎండి సలీం పాషా అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలలో న్యూ స్టార్ చైనీస్ కుంగ్ ఫు జనరల్ సెక్రటరీ మాస్టర్ గుగ్గిళ్ళ దేవేందర్ ఆధ్వర్యంలో బెల్ట్‌గ్రేడింగ్ సెర్మనీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎండి.సలీంపాషా విద్యార్థిని విద్యార్థులకు గ్రేడింగ్ బెల్టులను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యతో పాటు కరాటేలో ప్రతిభను కనబరచాలని సూచించారు. బెల్ట్ గ్రేడింగ్ లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

క్రికెట్ టోర్నమెంట్‌కు రూ.30వేల విరాళం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని వడ్డీచర్ల గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా జరిగే క్రికెట్ టోర్నమెంట్ ఉత్సవాలు. క్రికెట్ టీమ్ మేనేజ్మెంట్ కోరిక మేరకు రూ.30 వేలు విరాళం క్రికెట్ టోర్నమెంట్ ఉత్సవాలకు లింగాల ఘనపురం జిల్లా కాంగ్రెస్ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి ఆదివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక పునరుత్తేజానికి, స్నేహ భావాన్ని పెంపొందించేందుకు దోహదపడాయి క్రికెట్ టీమ్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడుగా సుదర్శన్

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ చేనేత ఐక్యవేదిక జనగామ జిల్లా అధ్యక్షునిగా పాలకుర్తికి చెందిన కూరపాటి సుదర్శన్ ను నియమిస్తూ శనివారం ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ నియామక పత్రాన్ని అందజేశారు. హైదరాబాదులో జరిగిన చేనేత ఐక్యవేదిక ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షునిగా కూరపాటిసుదర్శన్ ప్రమాణంచేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చేనేత కార్మికులందరికీ ఐక్యం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని అన్నారు. చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. జిల్లా అధ్యక్షునిగా నియ మించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి శ్రీరామ్ సుధాకర్, నాయకులు దేవసాని నరేష్, పోగు చిరంజీవి, రాపోలు తిరుపతి పాల్గొన్నారు.

హోరాహోరీగా ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు

నవతెలంగాణ-జఫర్‌గఢ్



మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలస్థాయిలో జరిగినవి. ఆదివారం స్థానిక వైశ్య సంఘం హాలులో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో ఈఎన్నికలు జరిగినవి. మొత్తం 199ఓట్లు ఉండగా, అధ్యక్ష పదవికోసం అంచూరి యుగందర్, బజ్జూరి మణికాంత్ ఇరువురు పోటీపడడం జరిగింది. వీరిరువురు హోరాహోరీగా ప్రచారం సైతం చేసుకోవడం జరిగింది. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఎన్నికలు మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగిన ఈ ఎన్నికల్లో మొత్తం 176ఓట్లు పోలయ్యాయి. అంచులు యుగంధర్ కు 89 బజ్జూరు మనకాంత్‌కు 87 ఓట్లు పోలైనట్లు ఎన్నికల అధికారి మాధవి శెట్టి వరూధిని తెలిపారు. దీంతో రెండు ఓట్లతో అంచూరి యుగంధర్ గెలుపొందినట్లు వారు ప్రక టించారు.

ఎన్నికల ప్రెసిడెంట్ మాదంశెట్టి వరూధిని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎన్నికల అధికారులు గన్ను నర్సింలు బెజగం బిక్షపతి గంగిశెట్టి అనూజ,జిల్లా యూత్ అధ్యక్షులు గజ్జి సంతోష్ కుమార్, గందే లిరిల్ కుమార్, గంద సోమన్న, శ్రవణ్ కుమార్, పడకంటి రవీందర్, సరభు అంజనేయులు,మశెట్టి వేణుగోపాల్, బెజాగం లక్ష్మి నారాయణ, ఇతర జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొని జాఫర్గడ్ మండల్ ఎలక్షన్ చేశారు.

అప్రెంటిషిప్ కోసం దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఇంటర్ వత్తి విద్య కోర్సులు అభ్యసించిన విద్యార్థులు నుండి అప్రెంటిషిప్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా ఇంటర్ విద్యాధికారి కే.జితేందర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.2022, 2023, 2024 విద్యా సంవత్సరంలో పారామెడికల్ (ఎంఎల్‌టి అండ్ ఎంపిహెచ్ డబ్ల్యు) కోర్సులలో ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులని చెప్పారు. వీరికి జనగామ ప్రభుత్వాసుపత్రి, చంపక్‌హిల్స్ ప్రసూతి హాస్పిటల్‌లో శిక్షణ అందిస్తారని, అర్హులు ఈనెల 30నుండి2025 జనవరి 9న సాయంత్రం 5గంటల వరకు కలెక్టరేట్ రెండవ అంతస్తులోని రూమ్ నెంబర్ ఎస్-20 (డిఐఈఓ) కార్యాలయంలో అప్లికేషన్ ఫామ్ తీసు కొని వాటితో ఇంటర్ మెమో, ఎస్ఎస్‌సీ మెమో, కులం సర్టిఫికెట్ల జిరాక్స్‌లు అందజేయాలని కోరారు. మరిన్ని కోసం 9701662213 సంప్రదిం చాలని ఆయన సూచించారు.

మాజీ ప్రధానికి ఘన నివాళులు

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలం లోని చీటూరు గ్రామశాఖ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆదివారం నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు నకిర్త. మల్లయ్య మాజీ ఎంపీపీ పసుల. సోమ నరసయ్య మాజీ సర్పంచ్ ఐలామల్లేశం మాజీ ఉపసర్పంచ్ బర్ల.గణేష్ కిసాన్‌సెల్ నాయకులు కేమిడి నరసింహులు మాజీ వార్డు సభ్యులు చెరుకు. భాస్కర్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు పసుల. కిషన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈదులకంటి. మహేందర్ యూత్ వైస్ ప్రెసిడెంట్ ఎర్ర. ప్రవీణ్, నాయకులు బండారి ప్రభాకర్, పసుల శీను, పసుల కృష్ణ, చెరుకు బిక్షపతి, గణపాకనాగరాజు, యూత్ నాయకులు మడికంటి కుమార్ వాతాల అంజయ్య, ఎర్ర శంకర్, గడ్డం సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

నర్సింగరావును పరామర్శించిన ఎంపీ చామల

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్




కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న తన భార్యను కోల్పోయిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, శామీర్‌పేట మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ సర్వల నర్సింగా రావును ఆదివారం భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ నర్సింగరావు సీనియర్ కార్యకర్తగా పార్టీ కోసం ఎంతో సేవను అందించారని చెప్పారు. నర్సింగరావుకు ఆయన కుటుంబానికి కాంగ్రెస్‌పార్టీ ఎప్పుడు అవసరమైనా ఆదుకునేందుకు సిద్ధంగా ఉంటుందన్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్, మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, వైస్ చైర్మన్ కంచరాములు తదితరులు పాల్గొన్నారు.

మహాకవులను ప్రతీఒక్కరు స్మరించుకోవాలి



- కేదారినాథ్ తో పాటు బమ్మెర ప్రాంతం గొప్పది
- పోతన శతాబ్ది వేడుకలు వైభవంగా నిర్వహించాలి
- పర్యాటకరంగంలో అభివృద్ధి అభినందనీయం
- తెలంగాణ హైకోర్టు జడ్జి నామవరపు రాజేశ్వరరావు



వతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి ప్రాంతంలో పుట్టిన మహాకవుల జన్మస్థలాలను సందర్శించి దర్శించుకుని స్మరించుకోవడం ఆనందంగా ఉందని తెలంగాణ హైకోర్టు జడ్జి నామవరపు రాజేశ్వరరావు అన్నారు. ఆదివారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో హైకోర్టు జడ్జి రాజేశ్వరరావు దంపతులు కుటుంబ సమేతంగా, జనగామ జిల్లా జడ్జీలు రవీంద్ర శర్మ, సందీపలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వల్మిడిలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బమ్మెరలో గల పోతన మాథుని సమాధిని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. పోతన వ్యవసాయం చేసిన బావిని పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కేదారి నాతో పాటు ఈ ప్రాంతం చాలా గొప్పదని అభివర్ణించారు. కేదారి నాథ్ కు వెళ్లాలని అంటారు తప్ప బమ్మెరకు రావాలని ఎవరు అనుకోని తెలిపారు.

పాలకుర్తి, వల్మిడి, బమ్మెర ప్రాంతాలను సందర్శించిన అనంతరం కేదారి నాథ్‌కు వెళ్లే బదులు ఈ ప్రాంతాలకు రావాలని అనిపిస్తుందని తెలిపారు. పర్యాటక కేంద్రంగా ఈ ప్రాంతాల అభివృద్ధి మరువలేనిదన్నారు. తెలంగాణలో అద్భుత ప్రదేశాలు ఉన్నాయని, ఈ ప్రాంత అభివద్ధిని ప్రాచుర్యంలోకి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. బమ్మెర పోతన దశాబ్ది వేడుకలను పోతన సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించే వేడుకలకు తప్పకుండా హాజరవుతానని భరోసా ఇచ్చారు. ఈ ప్రాంత అభివృద్ధిలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. పోతన మాత్యుడు రచించిన పద్యాలను ఇంకా వెలుగులోకి తీసుకురావాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ఈ ప్రాంతంలో ఆలయాలు అభివద్ధి చెందాయని, పర్యాటక కేంద్రాలుగా సంతరించుకున్నాయని తెలిపారు. ఈ ప్రాంతంలో మహాకవుల శతాబ్ది వేడుకలు నిర్వహించి కౌలను సత్కరించుకోవాలని సూచించారు. స్వతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఆకాంక్షించారు. పోతన జన్మస్థలం విశిష్టత చాలా గొప్పదని తెలిపారు. ఈ ప్రాంతంలో తొలి తెలుగు విప్లవ కవి పాల్కురికి సోమనాథుడు, వాల్మీకి మహర్షి ఈ ప్రాంతంలో పుట్టడం ఈ ప్రాంతం పర్యాటక కేంద్రంగా అభివద్ధి చెందేందుకు దోహదపడుతుందని తెలిపారు.

అంతకుముందు రాష్ట్ర హైకోర్టు జడ్జి రాజేశ్వర్‌రావును ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. శేష వస్త్రాలను అందజేసి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, తహసిల్దార్ పి.శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, సీపీఐ(ఎం) మండల నాయకులు సోమ సత్యం, ఆల య సూపరింటెండెంట్ కొత్తపెల్లి వెంకటయ్య, పాలకుర్తి, దేవరుప్పుల ఎస్సైలు దూలం పవన్ కుమార్, ఎం లింగారెడ్డి, యాకూబ్ హుస్సేన్, సజన కుమార్, ఆర్ రాకేష్,వల్మిడి దేవస్థాన చైర్మన్ వాసూరి రవి,వల్మిడి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీరటి చంద్రయ్య,అర్చకులు డివిఆర్.శర్మ, దేవగిరి అనిల్‌శర్మ, మత్తగజం నాగరాజు, చక్రవర్తుల సుందరాచార్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కానరాని ఆలయ కార్యనిర్వహణాధికారి ....

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామిని, వల్మిడి లో గల శ్రీ సీతారామచంద్రస్వామిని దర్శించుకునేందుకు ఆదివారం తెలంగాణ హైకోర్టు జడ్జి నామవరపు రాజేశ్వర్‌రావు కుటుంబ సమేతంగా హాజరు కావడంతో పాటు జిల్లా జడ్జిలు హాజరయ్యారు. వారికి స్వాగతం పలికి ఆహ్వానించాల్సిన ఆలయ ఈవో సల్వాది మోహన్‌బాబు కానరాకపోవడం విశేషం. జనగామ జిల్లాలోని అతి పెద్ద ఆలయంగా పేరుగాంచిన ఆలయానికి ఈవో అందుబాటులో ఉండకపో వడం పట్ల పలువురు భక్తులు విమర్శిస్తున్నారు.

తెలంగాణ హైకోర్టు జడ్జి ఆలయ దర్శనానికి వస్తున్నారని తెలిసినప్పటికీ ఆలయ ఈవో అందుబాటులో లేకపోవడం పట్ల పలువురు అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్చార్జి పేరుతో ఆలయానికి రాకుండా గైరాజరు కావడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని‌రెడ్డి ఆలయాన్ని సందర్శించినా ఈవో అందుబాటులో లేడని, జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ పలుమార్లు ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించినప్పటికీ ఈవో అందుబాటులో ఉండకపోవడం ఏమిటని ప్రశ్నించారు. శివ కేశవులకు నిలయంగా ఉన్న శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో నిత్యపూజలు జరగడంతో పాటు పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉంటుందని ఎలాంటి లోపాలు జరగకుండా పర్యవేక్షించాల్సిన ఈవో ఆలయానికి రాకుండా గైర్హాజరుకావడంపట్ల పలువురు అసంతృప్తి వ్యక్తంచేస్తు న్నారు. అభివృద్ధి చెందుతున్న ఆలయానికి పూర్తిస్థాయి ఈవోను నియమించేందుకు ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని సందర్శకులు కోరుతున్నారు.

సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శిగా మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ



సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శిగా మోకు కనకారెడ్డి మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 27, 28 తేదీల్లో జిల్లాలోని స్టేషన్ ఘన్‌పూర్‌లో రెండు రోజులపాటు జరిగిన సీపీఐ(ఎం) జనగామ జిల్లా మూడవ మహాసభలో సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అందులో భాగంగా సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శిగా మరోసారి కనకారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1991 చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐలో చేరి చేర్యాల ప్రాంతంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సమరశీల పోరాటాలు చేసి విద్యార్థులకు బాసటగా నిలిచారు. అనంతరం విద్యార్థి సంఘంలో జనగామ డివిజన్ కార్యదర్శిగా జిల్లా రాష్ట్ర బాధ్యతల్లో ఉండి పనిచేశారు. తర్వాత డివైఎఫ్ఐ యువజన సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షునిగా పనిచేసి యువజన సమస్యలపై ఉద్యమించారు. అనంతరం సీఐటీయూ ట్రేడ్ యూనియన్‌లో పనిచేసి కార్మికుల, కార్మిక సమస్యల పరిష్కారం కోసం కషి చేశారు. సుదీర్ఘకాలంగా తెలంగాణ రైతు సంఘంలో జనగామ డివిజన్ కార్యదర్శిగా, జనగామ జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి జనగామ ప్రాంతంలో రైతుల ఆత్మహత్యలు, ప్రాజెక్టులు, రైతుల గిట్టుబాటు ధరలు, పంటల నష్టపరిహారం, ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇవ్వాలని రైతాంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహించారు. జనగామ జిల్లా ఏర్పడిన తర్వాత మొదటి మహాసభలో జిల్లా కార్యదర్శి ఎన్నికై గత పదేళ్లుగా జనగామ జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఉద్యమాలు పోరాటాలు చేస్తూ ప్రజలపక్షాన నిలబడ్డారు. జిల్లాలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఉపాధి హామీ సమస్యలు పరిష్కరించాలని, వత్తిదారులను రక్షించాలని, విద్య, వైద్యరంగ సమస్యలపై, అసంఘటితంగా కార్మికులు, మహిళలు, స్థానికంగా ఉన్న సమస్యలపై ప్రజలను కూడగట్టి ఉద్యమాలను నిర్వహిస్తూ వచ్చారు. జిల్లాలో జరుగుతున్న ఇళ్ల స్థలాల కోసం భూ పోరాటాలు, గుడిసెవాసుల పోరాటాలకు నాయకత్వం వహిస్తూ సీపీఐ(ఎం) ఎర్రజెండాను ముందుకు తీసుకు వెళుతున్న పోరాటఘనుడుగా చెప్పవచ్చు.

ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అన్ని రకాల కార్మికులకు రైతులకు రక్షణ కల్పించాలని ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ఉద్యమాలు చేపడతారని తెలిపారు. జనగామ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న జిల్లా కమిటీ సభ్యులకు, సహకరించిన రాష్ట్ర కమిటీకి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

- ప్రెస్ అకాడమి చైర్మన్ కే.శ్రీనివాస్‌రెడ్డి
- చైర్మన్‌ను ఘనంగా సన్మానించిన జర్నలిస్టులు



నవతెలంగాణ-జనగామ

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జనగామ పట్టణంలో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. జనగామ జిల్లా జర్నలిస్టులు మీడియాకాడమీ చైర్మన్‌ని కలిసిన జర్నలిస్టులు తమ సమస్యలను విన్నవించారు. దీంతో సానుకూలంగా స్పందించిన చైర్మన్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంతోపాటు అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందజేయడానికి కృషి చేస్తానని, అర్హులైన జర్నలిస్ట్ లందరికీ అక్రిడేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు లయన్ కన్నా పరుశరాములు, బిట్ల మధు, కాసాని ఉపేందర్, శశిధర్ జర్నలిస్ట్‌లు సాగర్, ఫైల్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మునిగెల రమేష్



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

జనగామ సీపీఐ(ఎం) 3వ జిల్లా మహాసభలను జయప్రదం చేసిన ప్రజలందరికీ ఆపార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మండల కార్యదర్శి మునిగెల రమేష్ మాట్లాడుతూ ఈనెల 27,28 తేదీలలో (స్టే)ఘన్‌పూర్ పట్టణ కేంద్రంలో జరిగిన సీపీఐ(ఎం) జనగామ జిల్లా 3వ మహాసభలు, బహిరంగ సభ జయప్రదానికి కృషిచేసిన పార్టీ శ్రేణులుఅందరికీ, సహకారాలు అందించిన నాయకులకు, అన్ని తరగతుల ప్రజలకు అధికారులకు మండల కమిటీ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. అనునిత్యం పేదప్రజల పక్షాన సీపీఐ(ఎం) పోరాటం చేస్తుందని, కార్మిక, కర్షక, మహిళల యువత, విద్యార్థి హక్కుల కోసం నిలబడుతుందన్నారు. మండల కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో, ప్రజల సమస్యల పరిష్కారానికై పోరాటాలు, ఉద్యమాలు చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కుర్ర ఉప్పలయ్య, చిలుముల్ల భాస్కర్, తొడెంగల ఐలయ్య, శివునిపల్లి శాఖ కార్యదర్శి భూశెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కాశీవిశ్వనాథ ఆలయ అభివృద్ధికి విరాళం

నవతెలంగాణ-నర్మెట్ట

మండల కేంద్రంలోని కాశీ విశ్వనాథ ఆలయ అభివృద్ధికి రూ.5,116 లు విరాళం సంగి రాధికరాజు దంపతులు ఆలయ కమిటీ చైర్మన్ గంగం నరసింహరెడ్డికి అందిచారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జంగిటి అంజయ్య, ప్రజ్ఞపురం శ్రీధర్, కొండం బాలయ్య, నక్కల భూమయ్య, మందగటయ్య, కూకట్ల గటయ్య, సంగి మల్లేశం, భానోత్ కిషన్ గ్రామస్తులు పాల్గొన్నారు.



రోడ్డుపై వంటావార్పుతో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-జనగామ



తమ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తుందని నిరసిస్తూ సర్వ శిక్ష ఉద్యోగులు స్థానిక కలెక్టరేట్ వద్ద రోడ్డుపై ఆదివారం వంటావార్పు నిర్వహించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద ఉద్యోగులు చేపట్టిన దీక్షలు ఆదివారం నాటికి 20వ రోజుకు చేరుకున్నాయి. ఉద్యోగులు జనగామ సూర్యపేట ప్రధాన రహదారి కలెక్టరేట్ వద్ద వంటావార్పు చేసి రోడ్డుపైనే ఉద్యోగులు భోజనం చేసి నిరసన తెలిపారు. ఈరోజు దీక్షలో హైకోర్టు అడ్వకేట్, సాదిక్ ఫౌండేషన్ చైర్మన్ సాదిక్‌అలీ.. మద్దతు పలికి సంఘీభావం ప్రకటించారు.. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జానకిరామ్, సిఆర్పిల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సహదేవ్ పాల్గొని ఉద్యోగులకు భరోసా కల్పించారు. సాదిక్ అలీ మాట్లాడుతూ మీ వెన్నంటే ఉంటానంటూ భరోసా కల్పించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాల్సిందేనని తెలిపారు. విట్టి చాకిరి నిర్మూలిస్తానన్న పాలకులు విస్మరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రతినిధులను పిలిపించుకొని చర్చలు జరిపి సానుకూలంగా స్పందించాలని కోరారు. ఉద్యోగులు కోరుతున్న కోరికలు గొంతెమ్మ కోరికలు కాదని, కచ్చితంగా నెరవేర్చేవే అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘం జిల్లా బాధ్యులు తాడూరి రమేష్, బైరగోని దయాకర్ గౌడ్, శ్రీలత గోలి రవీందర్ రెడ్డి అన్నపూర్ణ భాగ వెంకటేశ్వర్లు, సరేష్, రొయ్యల రాజు రమ్య పాల్గొన్నారు.

దేశంలో కమ్యూనిస్టులే నిజమైన దేశభక్తులు

- సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అది సాయన్న



నవతెలంగాణ-జనగామ

దేశంలో కమ్యూనిస్టులే నిజమైన దేశ భక్తులని సిపిఐ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి అది సాయన్న అన్నారు. భారత కమ్యూనిస్టు(సిపిఐ)పార్టీ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం రఘునాథ్ పల్లి మండలకేంద్రంలోని బస్ స్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు,పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా జెండా పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న ముఖ్య అతిధిగా పాల్గొని సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మతాలు, కులాల మధ్య విబేధాలు సష్టిస్తున్న మతోన్మాదులు దేశ ద్రోహులని అయన అన్నారు. సమ సమాజ నిర్మాణమే సిపిఐ పార్టీ లక్ష్యం అన్నారు. భారత దేశంలో అంతరాలు లేని సమాజం కోసం కమ్యూనిస్టులు పోరాటం కొనసాగిస్తున్నారని అన్నారు. సిపిఐ పార్టీ ఆవిర్భావం నుండి పేద ప్రజల భూమి కోసం భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, సాయుధ రైతాంగ పోరాటాన్ని నిర్వహించి వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిన ఘనత సిపిఐ పార్టీకే దక్కిందన్నారు.

అంతే కాకుండా భారతదేశానికి స్వాతంత్రమే ధ్యేయంగా స్వాతంత్ర పోరాటంలో పాల్గొని దేశ స్వాతంత్ర కోసం పనిచేసిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు నాగరాజు, బీర్రు నాగేష్, నరసయ్య,యాదయ్య,శంకర్, తోటకూరి ఐలయ్య,గిరి,మహేష్ అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మహబూబాబాద్
సోమవారం డిసెంబర్ 30, 2024 www.navatelangana.com

సీపీఐ(ఎం) ఇంటింటి సర్వే

నవతెలంగాణ - కురవి



బలపాలలో సీపీఐ(ఎం) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ పిలుపు మేరకు ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమంలో అనేక సమస్యలు బయటకు వచ్చాయని సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి పిట్టల వెంకన్నఅన్నారు. సదరన్ సర్టిఫికెట్ ఇచ్చి సంవత్సరాలు గడుస్తుందని, నేటి వరకు పింఛన్లు ఇవ్వలేదని, నిరుపేదలకు ఇండ్లు, రుణమాఫీ, రైతు బంధు, ప్రభుత్వం ప్రకటించిన ఆరు హామీలు అమలు చేయలేదని, ఉచిత కరెంటు లేదని, వ్యవసాయం భూములకు పట్టాలు చేయడం లేదని, రేషన్ కార్డులు లేవని, గ్రామం సమస్యలతో, సతమతమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు మాలోత్ కిషన్, సీపీఐ(ఎం) గ్రామ నాయకులు పిట్టల వెంకన్న, పిట్టల మోహన్‌రావు, గోపి, శనిగరపు వెంకన్న, చెన్నబోయిన దర్గయ్య, లింగాలబోయినలాలయ్య, పిట్టల ఉపేందర్, ఉపేంద్ర, నక్క వెంకటనారి, ఉపేందర్, పండగల రంగయ్య, దుస్స అనసూయ, సీపీఐ(ఎం) నాయకులు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



అభ్యుదయ కూరగాయలు, పండ్ల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షులు పోలేపల్లి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 సంవత్సరంలో మాసంఘంలో 300 మంది రైతు కుటుంబాలకు ఆయురారోగ్యాలతో ఉండి పాడి పంటలు సంపన్నంగా పండాలని ఆయన కోరారు. అంతేకాకుండా రైతులందరికీ ప్రభుత్వం మద్దతు ద్వారా పొందే విధంగా పంటలు పండాలని, ప్రకృతి అనుకూలించాలన్నారు. ఈకార్యక్రమంలో సంఘం కార్యదర్శి శాగంటి శ్రీనివాస్ కోశాధికారి ఎలగలబోయిన అనిల్ కుమార్, గౌరవ సలహాదారులు మార్తినేని పాపారావు, డైరెక్టర్స్ ఎలుక రామ్‌రెడ్డి, ఆకుల సుధాకర్, పోలేపల్లి యాకుబ్‌రెడ్డి, బొగ్గుల యాలాద్రి, కొల్లూరి శ్రీనివాస్, రడం శ్రీనివాస్, కమటం శ్రీధర్, జనిగల అనిల్‌కుమార్, బొడ్డు బిక్షం, గంట రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

నవతెలంగాణ-బయ్యారం:



ఇటీవల రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న పెసర ప్రభాకర్‌రెడ్డిని వారితో పాటు చదువుకున్న 10వ తరగతి స్నేహితులు ఆదివారం ఘనంగా సన్మానించారు. గుర్రం వెంకటరెడ్డి, రచ్చ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి దేవేంద్రచారి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రెడ్డి, ఆర్‌పీ ప్రసాద్, బయ్యారం వీరన్న, బసవ వెంకన్నలు పాల్గొని ప్రసంగించారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు చదువుకొని, ఇంటర్మీడియట్ వరకు ఇక్కడే విద్యను అభ్యసించి ఉపాధ్యాయ వృత్తిలో చేరి రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఆయన శ్రమను, కృషిని కొనియాడారు. ఈసందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలలో, చదువు నేర్పిన గురువుల సమక్షంలో, తన 10వ తరగతి స్నేహితులు చేసిన సన్మానం మరువలేనిదన్నారు. ఈకార్యక్రమంలో వెంకటాచారి, సుదర్శనాచారి, మండా శ్రీనివాస్, రాధాకృష్ణ, గోపాల్‌రెడ్డి, నర్సిరెడ్డి, వెంకటరెడ్డి, షేక్.మౌలా, కృష్ణయ్య రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి సన్నాహక సమావేశం

నవతెలంగాణ -మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల 1997- 98 బ్యాచ్ పదవతరగతి విద్యార్థులు ఆదివారం పాఠశాలలో త్వరలో నిర్వహించబోయే పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సమావేశమైన 45 మంది విద్యార్థులు 28 సంవత్సరాల తర్వాత కలవడంతో ఉద్వేగానికి గురి అయ్యారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ మురిసిపోయారు.కొందరు పిల్లలకు పెళ్లిళ్లు చేసి సెటిల్‌కాగా మరికొందరు పిల్లలను చదివిస్తూ, మరికొందరు జీవితంలో ఒంటరితనం, కుటుంబ భారంతో సతమతమవుతూ, కొందరు ఇంకా స్థిరపడక, అందరి కష్టసుఖాలను పంచుకొని కన్నీటి పర్యంతమయ్యారు. ఆనాటి గురువులను, తరగతి గది ముచ్చట్లను, పాఠశాల అనుభూతులను గుర్తుచేసుకొని పొంగిపోయారు.ఆనాటి రోజులు తిరిగి రావని గుర్తు చేసుకున్నారు. త్వరలోనే పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహిస్తామని దాని నిర్వాహన కోసం కమిటీ కూడా వేసుకున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో మరిపెడ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల 1997-98 బ్యాచ్ పదవతరగతి విద్యార్థులు సరిత, పావని, రాధిక, మైబుబి, చాంద్ బి,వినోద, వసంత, శ్రీదేవి, మంజుల, వినోద, నాగలక్ష్మి, సైదాబి, అమత, నాగమణి, జ్యోతి, శోభ, వెంకన్న, హకీమ్, రమేష్, భూమేష్, మల్లయ్య, వీరన్న, మల్సూరు, లింగస్వామి, వీరాచారి, జహంగీర్, వీరన్న, వీరమల్లు, శ్రీరాములు, నాగయ్య, ముత్తయ్య, సోమన్న, వెంకన్న, వెంకన్న, శీను, రాజేష్, రమేష్, సైదులు, సత్యనారాయణ, శ్రీను, రమేష్, వీరన్న, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

వికాసతరంగిణి శాఖ వారిచే నగర సంకీర్తన

వికాస్ తరంగిణి చీఫ్ కో-ఆర్డినేటర్ కుందూరు గీతారెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు



పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి వికాస తరంగిణి తొర్రూర్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం పరమ పవిత్రమైన ధనుర్మాసం సందర్భంగా స్థానిక ప్రాతఃకాలములో నగర సంకీర్తన చేపట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆరుట్ల శ్రీకాంతా చార్యులు పూజా క్రతువులు నిర్వహించారు. అనంతరం నగర సంకీర్తనను పట్టణ పురవీధులలో గోవిందనామాలతో ఏడుకొండలవాడా, ఆపద మొక్కులవాడ, అనాధ రక్షక, గోవిందా.. గో విందా.. అంటూ భజనలు చేశారు. తన్మయత్వంతో పట్టణంలో గాంధీ సెంటర్, అన్నారం సెంటర్ మీదుగా గ్రామంలోని శివాలయం వద్ద, హరిపిరాల సెంటర్ వీదుల గుండా స్వామి వారి చిత్ర పటంతో ఊరేగింపు నిర్వహించి దేవాలయానికి చేరుకున్నారు. కోలాటంతో భజనలు చేశారు. ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈకార్యక్రమంలో వికాస తరంగిణి చీఫ్ కో-ఆర్డినేటర్ కుందూరు గీతారెడ్డి, వికాస తరంగిణి సభ్యులు, గోవింద మాలధారులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కర్తవ్యం

పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వెల్తూరి నాగేష్

నవతెలంగాణ-తొర్రూరు

జనసేన పార్టీ సిద్ధాంతాలను, పార్టీ అధినేత ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి యువత ముందుకు రావాలని ఆపార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వెల్తూరి నగేష్ అన్నారు. ఆదివారం తొర్రూరు పట్టణంలో పల్లెర్ల రమేష్, లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో అత్యంత శక్తివంతమైన పార్టీగా ఉండబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య సలహాదారులు వడ్లూరి రజినీకాంత్, పెద్దవంగర మండల అధ్యక్షుడు దేశెట్టి వెంకటేష్, రేగురి సాయికిరణ్, గాడిపెల్లి సంతోష్, తొర్రూరు మండల అధ్యక్షుడు కొండ్లె ఉమేష్, పట్టణ అధ్యక్షుడు చింతల మధు, పట్టణ ఉపాధ్యక్షుడు ఓరుగంటి ప్రవీణ్, జక్కుల శంకర్, గట్ల సతీష్, గద్దల అశోక్, ఈదురు పరశురాములు, సునీల్, శోభన్, ఈదురు మహేష్, భాస్కర్, గంధం సునీల్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్‌ఎస్‌ఎన్ క్యాంటీన్ ప్రారంభం

నవతెలంగాణ-కురవి



మండల కేంద్రంలో కనకదుర్గ వైన్స్ ఎదురుగా ఆర్‌ఎస్‌ఎన్ క్యాంటీన్‌ను ఆదివారం కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేందర్ రిబ్బన్ కటింగ్ చేసి క్యాంటీన్ ప్రారంభోత్సవం చేశారు. ఈకార్యక్రమంలో కురవి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శరత్‌కుమార్, చిన్నగూడూరు మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు, కురవి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆవిరె మోహన్‌రావు, కేసముద్రం మార్కెట్ డైరెక్టర్ ఆవుల శ్రీనివాస్, చిన్నగూడూరు కార్యదర్శి నగేష్‌గౌడ్, కురవి పట్టణ నాయకులు కనుగంటి వీరన్న, మిర్యాల లక్ష్మయ్య, బుక్క నాగరాజు, పట్టణ యువ నాయకులు సంగం నాగరాజు, బూర్గుల కృష్ణ, కొత్త యాకరాజు, దడిగల భరత్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరాల వీరన్న, గడిల వినోద్, చెవుల భరత్, మంగోలిగూడెం గ్రామ అధ్యక్షులు రామన్న తదితరులు పాల్గొన్నారు.

నారు నాట్లు లేని వరిసాగు..



నవతెలంగాణ-పెద్దవంగర

- డ్రమ్ సీడర్ వైపు రైతుల్లో ఆసక్తి..!
- పెట్టుబడి తక్కువ.. దిగుబడి ఎక్కువ..

రోజురోజుకూ పెరుగుతున్న టెక్నాలజీ తో రైతులు కూడా యాంత్రీకరణ వైపు అడుగులు వేస్తున్నారు. కూలీల కొరత, పెట్టుబడి తగ్గించడంపై అన్నదాతలు దృష్టి సారించారు. ఇందులో భాగంగానే డ్రమ్ సీడర్ విధానంతో నారు, నాట్లు లేని వరిసాగు కోసం రైతులు ఆసక్తి చూపుతున్నారు. గత పదేళ్ల నుంచి అక్కడక్కడ డ్రమ్ సీడర్ పద్ధతిలో వరి సాగు చేసేవారు. మూడేళ్ల నుంచి కూలీల కొరతతో పాటుగా, పెట్టుబడి ఖర్చులు పెరగడం వల్ల డ్రమ్ సీడర్ వైపు రైతులు దృష్టి సారించారు. గతేడాదితో పోల్చితే ఈసీజన్‌లో మండలంలో 20 నుంచి 30 శాతం వరకు డ్రమ్ సీడర్ పద్ధతిలోనే రైతులు వరి సాగు చేస్తున్నారు. కూలీల కొరతతో అనుకున్న సమయానికి నాటు వేయక పంట చేతికొచ్చే సమయం ఆలస్యం అవుతుంది. ఈవిధానంలో విత్తనాలు నారు కంటే సగం విత్తనాలతో సరిపోతుందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

పెట్టుబడి తక్కువ.. దిగుబడి ఎక్కువ..

ఎకరం వరి పొలం నాటు వేయాలంటే రూ.7 వేల వరకు కూలీల ఖర్చు వస్తుంది. డ్రమ్ పద్ధతిలో స్వయంగా రైతులు వేసుకుంటే ఖర్చే ఉండదు. ఇతర వ్యక్తి ద్వారా చేయిస్తే రూ.1000 లు మాత్రమే ఖర్చు వస్తుంది. ఈ విధానంలో వరిసాగు చేయడం వల్ల దిగుబడి కూడా పెరుగుతుంది. విత్తిన వారం రోజుల వరకు కాపాడితే ఇబ్బందులేమీ ఉండవని రైతులు వివరిస్తున్నారు. సాధారణ పంట సాగు కంటే డ్రమ్ పద్ధతిలో 20 రోజులు ముందుగానే పంట చేతికొస్తుందని రైతులు చెబుతున్నారు.

గత సీజన్‌లో డ్రమ్ పద్ధతిలో మంచి దిగుబడులు సాధించడంతో దీనిపై రైతులకు నమ్మకం పెరిగింది. కాగా మండలంలో ఇప్పటికే యాసంగి వరిసాగు ముమ్మరంగా సాగుతుంది. ఈసీజన్‌లో 13,038 ఎకరాల్లో రైతులు వరి సాగు చేస్తున్నారని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు.

కూలీలు దొరకక ఇబ్బందులు



డ్రమ్ సీడర్ పద్ధతిలో ఈ ఏడాది ఎకరం పొలం వరి సాగు చేపట్టినా పాత విధానంలో వరిసాగు చేయడానికి కూలీలు దొరకక ఇబ్బందులు పడ్డాను. డ్రమ్ సీడర్ తో కూలీల మీద ఆధారపడాల్సిన అవసరం లేదు. పెట్టుబడి ఖర్చు కూడా తగ్గింది.

- తోటకూరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు అవుతాపురం

డ్రమ్ సీడర్ పై రైతుల ఆసక్తి...



ఈ సీజన్‌లో డ్రమ్ సీడర్ పద్ధతి పై రైతుల్లో బాగా ఆసక్తి పెరిగింది. ప్రస్తుతం మండలంలోని గ్రామాలు, తండాల్లో సైతం రైతులు డ్రమ్ పద్ధతినే అవలంభిస్తున్నారు. నారు, నాట్లు లేని వరిసాగు తో పెట్టుబడి తగ్గడంతో పాటుగా, దిగుబడి పెరుగుతుంది.

- గుగులోత్ స్వామి నాయక్, వ్యవసాయాధికారి, పెద్దవంగర

జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలి..

- 15వ విడత సామాజిక తనిఖీ సభలో
- డీఆర్‌డీఏ పీడీ మధుసూదన్‌రాజ్

నవతెలంగాణ -మరిపెడ

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డు ఉన్న ప్రతి హోల్డర్‌కు పని కల్పించవలసిన బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్‌లపై ఉందని డీఆర్‌డీఏ పీడీ మధుసూదన్ రాజు అన్నారు. నర్సింహులపేట మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈసమావేశానికి ఏపీడీ కొరివి, ఎంపీడీవో వీరబాబు, నరసింహులపేట ఎంపీడీవో కె.మాధవీలతో కలిసి మధుసూదన్ రాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా నరసింహులపేట మండలంలోని 22 గ్రామాలకు సంబంధించిన ఉపాధి పనుల సామాజిక తనిఖీ వివరాలను వెల్లడించారు. గతవారం రోజుల క్రితం నుండి బీఆర్‌పీలు పనులు జరిగిన ప్రాంతాన్ని సందర్శించి పనిని రికార్డ్ చేసినట్లు తెలిపారు. అనంతరం ఆయా గ్రామాలలో సామాజిక తనిఖీలు నిర్వహించగా నేడు మండల స్థాయి లో తనకి వివరాలను బహిరంగంగా వెల్లడించినట్లు ఆయన తెలిపారు. వివిధ గ్రామాలలో పని జరిగిన ప్రదేశంలో మెటీరియల్ కనిపించడం లేదని బీఆర్‌పీలు ఆవేదన వ్యక్తం చేశారు. హరితహారం పథకం ద్వారా నాటిన మొక్కలు ఎండిపోయినట్లు వారు వెల్లడించారు. కొన్ని గ్రామాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు రికార్డులను సైతం తయారు చేసుకోలేదని అసంతృప్తికరంగా ఉందని బీఆర్‌పీలు పేర్కొన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పీడీ వారిని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా అంబుడ్స్ మాన్ అధికారి బెస్త ఆదాం, ఎంపీఓ కిన్నెర యాదయ్య, ఏపీవో సురేష్, పంచాయతీరాజ్ ఇంజనీర్ అధికారి సుగుణాకర్, పంచాయతీ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.



ఉపాధి హామీలో రూ:724 వేలు అవినీతి..?

మహబూబాబాద్ జిల్లా నరసింహులపేట మండలంలో22 గ్రామపంచాయతీలలో జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులలో రూ.7లక్షల 24 వేల 55లు అవినీతి జరిగినట్లు అధికారులు గుర్తించారు. అజ్మీరాతండాలో రూ.24,064, బక్కతండాలో రూ.21,011, బానుతండాలో రూ.11, 928 , బోజన్నపేట లో రూ. 28,791, బోడ్యతండాలో రూ. 34,393, గోపతండాలో రూ.6,752, జగ్గుతండాలో రూ:15,650, జయపురంలో రూ:1,16,915, కొమ్ములవంచలో రూ.31,370, కౌసల్యదేవిపల్లిలో రూ:97,419, లోక్యా తండాలో రూ.36,737, ముంగిమడుగులో రూ.17,916, నరసింహాపురం (బంజర)లో రూ.28,782, నరసింహులపేటలో రూ:15,595, పడమటి గూడెంలో రూ 59,719, పకేర తండా లో రూ:36,196, పెద్ద నాగారం లో. రూ:15,595, రామన్నగూడెంలో రూ.21,657, రోప్లతండాలో రూ.5,920, వంతడుపులలో రూ.20,376, వస్రంతండాలో రూ:30,334 అవీనీతి జరిగింది, ఈడబ్బును సబంధిత బాధ్యుల రికవరీ చేస్తామని అధికారులు తెలిపారు.



మానుకోట కమ్యూనిస్టు ఉద్యమ దిగ్గజం ధర్మన్న

వర్ధంతి సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి

నవతెలంగాణ-మహబూబాబాద్

ఉమ్మడి వరంగల్ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమంలో అలుపెరుగని పోరాటాలు చేసిన ఉద్యమ దిగ్గజం ధర్మన్న అని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా నేత ప్రజా నాయకుడు బి.ధర్మన్న 24వ వర్ధంతి సభ ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక కొండపల్లి గోపాల్‌రావు నగర్‌లో ధర్మన్న స్తూపం దగ్గర నిర్వహించారు. ఈసందర్భంగా తొలత ధర్మన్న స్తూపానికి సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సార్థిరెడ్డి, ధర్మన్న సతీమణి 36వ వార్డు కౌన్సిలర్ బి.నీరజారెడ్డి, ధర్మన్న, ధర్మన్న కుమారుడు ఎన్నారై బి.రంజిత్‌రెడ్డి, పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన వర్ధంతి సభకు చింతకుంట్ల వెంకన్న అధ్యక్షత వహించారు. ఈవర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి మాట్లాడుతూ మానుకోట కమ్యూనిస్టు ఉద్యమంలో చరిత్రలో నిలిచిపోయే దిగ్గజ నాయకుడు అమరజీవి బి.ధర్మన్న అని కొనియాడారు. ఈప్రాంతంలో సీపీఐ నిర్వహించిన ప్రజా పోరాటాలలో ధర్మన్న పేరు చరిత్రలో లిఖించబడుతుందని కొనియాడారు. ఈవర్ధంతి సభలో సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథిరెడ్డి, ధర్మన్న సతీమణి 36వ వార్డు కౌన్సిలర్ బి.నీరజారెడ్డి ధర్మన్న, ధర్మన్న కుమారుడు ఎన్నారై బి.రంజిత్‌రెడ్డి, పెరుగుకుమార్, రీషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, కట్లోజు పాండురంగాచారి, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్, మేక వీరన్న, కేదాసు రమేష్, ఆబోతు అశోక్, వంకాయలపాటి చిరంజీవి, అజ్మీరా వేణు, మాలోతు రవీందర్, కూరాకుల పాల్, మంద శంకర్, తండా శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు మహాసభలలో కవులకు ఘన సన్మానం

నవతెలంగాణ-మహబూబాబాద్



విజయవాడలో జరుగుతున్న 6వ ప్రపంచ తెలుగు మహాసభలలో పాల్గొన్న మహబూబాబాద్ జిల్లా కవుల ను శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేసినట్లు కవి సంకేపల్లి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సన్మానం పొందిన వారి లో సంకేపల్లి శ్రీనివాస్‌రెడ్డి, గుర్రపు సత్యనారాయణ, డి.వెంకటరెడ్డి, ప్రభాకర్‌లు ఉన్నారు. కవి సమ్మేళనంలో పాల్గొని కవితా గానం చేసినం దుకు ప్రపంచ తెలుగు మహాసభల కార్య నిర్వాహక కమిటీ అధ్యక్షులు డాక్టర్ డీవీ పూర్ణ చంద్రుడు, ప్రధాన కార్యదర్శి గుత్తి కొండ సుబ్బారావులు సన్మానించారు ఈ కార్యక్రమంలో అవనిగడ్డ శాసన మండలి సభ్యులు బుద్ధ ప్రసాద్, మాజీ రాజ్యసభ సభ్యులు యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ ఉన్నారు.

ఉరివేసుకుని వృద్ధురాలి ఆత్మహత్య

నవతెలంగాణ-పెద్దవంగర:



భర్త మరణం తట్టుకోలేక మనస్తాపానికి గురై ఓ వృద్ధురాలు ఉరివేసుకుని మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. ఎస్సై క్రాంతి కిరణ్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దవంగరకు చెందిన అనపురం సోమయ్య గత ఐదు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. అప్పటి నుండి అతని భార్య అనపురం సోమలక్ష్మి (58) మనస్తాపానికి గురై, అనారోగ్యంతో బాధపడుతుంది. ఆదివారం తెల్లవారుజామున ఇంట్లోని రాడ్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తెల్లవారిన కూడా సోమ లక్ష్మి బయటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెళ్లి చూసేసరికి ఉరివేసుకుని వేలాడుతూ, అప్పటికే మృతి చెందింది. మృతురాలికి ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుమారుడు కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

నవతెలంగాణ-మహబూబాబాద్



పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా మైత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు పనిచేస్తున్నట్లు ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుగులోత్ బాలు నాయక్ తెలిపారు ఆదివారం మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని ఈదులపూసపల్లి గ్రామంలో మైత్రి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ప్రముఖ జనరల్ ఫిజీషియన్ వైద్యులు డాక్టర్ బాలు నాయక్, ప్రముఖ ఎముకల కీళ్ల శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ ఫైసల్, ప్రముఖ పిల్ల వైద్య నిపుణులు డాక్టర్ ప్రదీప్ రోగులకు వైద్య సేవలు అందించారు. ఉచిత శిబిరంలో ఈదుల పూస పల్లి గ్రామం ప్రజలు, చుట్టుపక్క తండాల నుండి పేద ప్రజలు సుమారుగా 500 నుండి 1000 మంది వచ్చి తమ యొక్క ఆరోగ్య రీత్యా సమస్యలను వివరిస్తూ ప్రముఖ వైద్యుల నుండి చికిత్స తీసుకున్నారు. ఈసందర్భంగా డాక్టర్ బాలునాయక్ మాట్లాడుతూ మహబూబవబాద్ జిల్లా కేంద్రంలో పేద ప్రజలకు వైద్యం అందించాలనే మంచి భావనతో ఇలాంటి హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. మారుమూల ప్రాంతంలో సరైన వైద్యం పైన సరియైన అవగాహన లేక పేద ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. రాబోయే సీజన్‌లలో వచ్చే వ్యాధుల పైన ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరిస్తూ ప్రజలకు ఉచితంగా రక్త పరీక్షలు చేసి వాళ్లకు ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు .

కన్నుల పండువగా అయ్యప్ప పడిపూజ

నవతెలంగాణ-గార్ల:

అయ్యప్ప స్వామి మహా పడిపూజ నగర సంకీర్తనలను అంగరంగ వైభవంగా శనివారం రాత్రి శ్రీధర్మ శాస్త్ర పీఠం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నగర సంకీర్తన కార్యక్రమాన్ని స్థానిక లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం నుండి మెయిన్ బజార్, నెహ్రూ సెంటర్ ల మీదుగా పట్టణ పురవీధుల్లో వైభవంగా నిర్వహించారు. అనంతరం లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో 18 మెట్లను ఏర్పాటు చేసి పడిపూజను నిర్వహించారు. ఈ సందర్భంగా 18వ సారి మాలధారణ చేసిన వల్లపుదాసు వెంకటేశ్వర్లు గురుస్వామి దంపతులను శ్రీ ధర్మశాస్త్ర పీఠం గురు స్వాములు, పీఠం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో అయ్యప్ప మాలధార స్వాములు వందలాదిగా హాజరు కాగా గ్రామమంతా అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.



ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

బలాస్టి రమేష్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు.

నవతెలంగాణ-మహబూబాబాద్



గత 24 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ఎస్‌-ఎస్‌ఏ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరిం చకుండా వారు పని చేసే పాఠశాలల నిర్వహణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం సహేతుకం కాదని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్ అన్నారు. ఆదివారం టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 6వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం వారితో చర్చలు జరిపి, వారి సమస్యలు పరిష్కరించకపోగా జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులను కేజీబీవీ పాఠశాలలో తాత్కాలికంగా సర్దుబాటు చేయాలని చూస్తుందన్నారు. ఇలా చేయడం వల్ల సమస్య పరిష్కారం కాకపోగా జిల్లా పరిషత్ పాఠశాలల నిర్వహణలో కూడా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని వెంటనే ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి వారు విధుల్లో చేరేటట్లు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, జిల్లా కార్యదర్శి రాచకొండ ఉపేందర్, సీనియర్ నాయకులు సోమ విష్ణువర్ధన్, బి.రాజు వివిధ మండలాల బాధ్యులు సజ్జనము విద్యాసాగర్, వై.యాకయ్య, ఎ.గోవర్ధన్, కోడెం శ్రీనివాస్, గోనె కార్తీక్, వీఎండీ.రఫీక్, చెన్నూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు మహాసభలలో కానిస్టేబుల్ సుధాకర్‌కు సన్మానం

నవతెలంగాణ-పెద్దవంగర:



ఆరవ ప్రపంచ తెలుగు మహాసభలు డిసెంబర్ 28, 29 తేదీల్లో విజయవాడ లోని కేబీఎస్ కళాశాలలో వైభవంగా నిర్వహించారు. ఈవేడుకల్లో పెద్దవంగర పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ మద్దెల సుధాకర్ పాల్గొని, 'రేపటి తరం' కవితా శీర్షికపై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయనను తెలుగు భాషా పరిరక్షణ సమితి సభ్యులు ఘనంగా సన్మానించి, శాలువా, మెమోంటోతో సత్కరించారు. ఈకార్యక్రమంలో కొంపల్లి రామయ్య, శారదా దేవి, సాధనాల వెంకటస్వామి, వీర వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
భూపాలపల్లి-ములుగు
సోమవారం డిసెంబర్ 30, 2024

నేడు ఉచిత కంటి పరీక్షలు



నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు సోమవారం ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని ఫౌండేషన్ చైర్మన్ అయిలీ మారుతి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కరీంనగర్ నుండి బస్సు వస్తుందని, కంటి ఆప రేషన్ చేయించుకునే వారు 9391075767లో సంప్రదించాలని సూచిం చారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సబ్సిడీపై పరికరాలు !

మళ్లీ అమలుకానున్న 'యంత్రలక్ష్మి'
ప్రభుత్వ ప్రకటనతో రైతుల్లో ఆశలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

గతంలో ప్రభుత్వాలు రైతులకు యంత్ర లక్ష్మి పథకం కింద సబ్సిడీపై వ్యవసాయ పరికరాలను అందజేసేది.అయితే బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి యంత్రలక్ష్మి పథకానికి మంగళం పాడింది. మళ్లీ వ్యవసాయ పరికరాలు అందజేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడంతో రైతులకు ఆశలు చిగురించాయి. స్ప్రింక్లర్లు, పనిముట్లకు లక్షల్లో ఖర్చు అయ్యేవి. వాటిని కొనుగోలు చేసే స్తోమత రైతులకు లేకపోవడంతో పంట సాగు సరిచేయక ఆర్థికంగా నష్టపోతున్నారు.



వ్యవసాయ పరికరాలు అయిన పైపులు, స్ప్రింక్లర్లు, పంపులను సబ్సిడీపై అందజేస్తే పంటల సాగు గణనీయంగా పెరుగుతుంది. కొంతమంది రైతన్నలకు వ్యవసాయ భూమి ఉన్న వారికి రబీ సాగుకు సరైన నీటి సౌకర్యం లేక పంటల సాగుకు దూరం అవుతున్నారు. లక్షలు ఖర్చు చేసి పరికరాలను కొనుగోలు చేసే స్థోమత లేక రైతన్నలు ఆర్థికంగా వెనుకబడి పోతున్నారు. రబీ పంటలు సాగు చేయక విలువైన భూములను అలాగే వ్యవసాయం చేయకుండా వదిలేస్తున్నారు. వ్యవసాయ పరికరాలు మళ్లీ పంపిణీ చేస్తే రైతన్నలకు ఆర్థిక భారం తగ్గడమే కాకుండా పంటల దిగుబడి కూడా పెరుగుతుందని రైతులు ఆశలు పెట్టుకుంటున్నారు.

వెంటనే అమలు చేయాలి..

సబ్సిడీ పరికరాలు రైతన్నలకు అందజేసే పథకంను వెంటనే ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో రైతులకు సబ్సిడీ పథకం ద్వారా వచ్చే వ్యవసాయ పరికరాలతో వ్యవ సాయాన్ని మరింత అభివ ద్ధి చేసుకోవచ్చు. ఈ పథకం ద్వారా నీటి పారుదల పెరిగి రబీ పంటల్లో కూరగాయలు, వాణిజ్య పంటలు పండించవచ్చు.

పరికరాలు అందజేయాలి : రైతు మల్లారెడ్డి

నాకున్న 2 ఎకరాల వ్యవసాయ భూమితో పాటుగా 10 ఎకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాం. 10 ఎకరాల భూమిలో రబీ పంటలను వేశాం. నీటి పారుద కోసం చేసుకు దూరంలో ఉన్న వాగు నుంచి నీటిని చేసు లోకి పారించాలంటే పైపులు స్పింకర్లు అవసరం ఉంటుంది. ప్రభుత్వం వెంటనే సబ్సీడీపై పరికరాలు అందజేయాలి.

కొనుగోలు చేసే స్థోమత లేదు : రైతు .కత్తెరశాల

వ్యవసాయ చేనులో బావి ఉంది. నీరు కూడా పుష్కలంగా ఉన్న పైపులు లేక 4 ఎకరాల వ్యవసాయ భూమిని కేవలం వర్షంపై ఆధారపడి వ్యవసాయం చేస్తు న్నాను. పైపులు, స్ప్రింక్లర్లు కొనుగోలు చేసే ఆర్థిక స్థోమత లేదు. సబ్సిడీ ద్వారా వ్యవసాయ పరికరాలు అందజేస్తే అనేక పంటలు పండిస్తాను.

వీఆర్వో.... మళ్ళీ వచ్చేనా ?

నాలుగేళ్ల తర్వాత తెరపైకి
ఇతర శాఖల్లోకి వెళ్లిన వారు
త్వరలోనే సొంత శాఖకు
సంక్రాంతి నాటికి
గ్రామానికో రెవెన్యూ అధికారి
పూర్వ వీఆర్వోల్లో ఆశలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

రెవెన్యూ శాఖలో వీఆర్వో (విలేజ్ రెవెన్యూ ఆఫీసర్) వ్యవస్థ మళ్లీ ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వం నుంచి వస్తున్న సంకేతాలు దీనికి బలం చేకూర్చుతున్నాయి. రెవె న్యూ ప్రక్షాళనలో భాగంగా సెప్టెంబర్ 7, 2020లో అప్పటి బీ ఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రద్దు చేసిన విషయం తెలిసిందే. దీంతో ఆ శాఖలో వీఆర్వోలుగా పనిచేసిన వారిని ఇత ర శాఖలకు బదిలీ చేసింది. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధి కా రంలోకి వచ్చాక రెవెన్యూ శాఖలో వీఆర్వో వ్యవస్థను తిరిగి ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నట్లు ప్రకటించింది. తాజాగా ఆ శాఖ మంత్రి పొం గులేటి శ్రీనివాస్ రెడ్డి సంక్రాంతికి గ్రామా నికో రెవెన్యూ అధికారి అందుబాటులోకి వస్తారని ప్రక టించారు. దీంతో నాలుగేళ్లుగా ఇతర శాఖల్లో పనిచే స్తున్న వీఆర్వోల్లో హర్షం వ్యక్తమవుతోంది. గ్రామీణ నుంచి మండల, జిల్లా, రాష్ట్రస్థాయి వరకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే అధికారులు లేకపో వడం తోనే కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి వీఆర్వో వ్యవస్థను ప్రారం భించాలని కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగం గానే రద్దయిన వ్యవస్థను మళ్లీ ప్రారంభించాలని భావిస్తున్నట్లు సమాచారం.

వ్యవస్థ రద్దుకు నాలుగేళ్లు..

వీఆర్వో వ్యవస్థను రద్దు చేస్తూ 2020 సంవత్సరంలో అప్ప టి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో కలెక్టర్ ఆ దేశాల మేరకు తహసీల్దార్లు వీఆర్వోల నుంచి రికార్డులను స్వాధీ నం చేసుకున్నారు. విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ లేకుండానే పని సు లువుగా చేయడానికి ప్రభుత్వం ధరణి వెబ్సైట్ను తెరపైకి తె చ్చింది. రాష్ట్ర ప్రభుత్వ కీలక నిర్ణయంతో ఏళ్లుగా రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న వీఆర్వోలు ఇతర శాఖల్లోకి బదిలీ అయ్యారు.

అయిష్టంగానే వేరే శాఖల్లోకి..

ఏళ్లుగా రెవెన్యూ శాఖలో వీఆర్వోలుగా పనిచేసిన వారు ఆ వ్యవస్థ రద్దు కావడంతో ఇతర శాఖలకు వెళ్లక తప్పని పరిస్థితి. పరిస్థి అయితే వీరంతా నాలుగేళ్లుగా అయిష్టంగానే పనిచేస్తున్న ట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఆ శాఖల్లో సర్వీస్ రూల్స్ అందు బాటులోకి రాకపోవడంతో పాటు ఇతర అలవెన్స్ లు సైతం ఇవ్వకపోవడంతో అసంత ప్తిగా ఉన్నట్లు పలువురు పేర్కొంటున్నారు.



మండలంలో....

మండలంలో మొత్తం గ్రామ పంచాయతీలు 15, రెవెన్యూ గ్రామాలు 22.పనిచేసిన విఆర్వోలు 15మంది.అయితే ప్రభు త్వం తీసుకున్న నిర్ణయాన్ని విఆర్వోలు స్వాగతిస్తున్నారు. నాలు గేళ్లుగా ఇతరశాఖలో పనిచేస్తున్న వారికి కనీసం సర్వీస్ రూల్స్ కూడా లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నట్లు వాపోతు న్నారు.



వీధి కుక్కలకు వింత రోగాలు !

ప్రభలుతున్న చర్మవ్యాధులు
నివాసాల్లోకి చొరబడుతున్న కుక్కలు
నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్న ప్రజలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

గ్రామాల్లో వీధి కుక్కలకు సోకుతున్న చర్మవ్యాధులతో ప్రజలకు ప్రమాదం పొంచి ఉంది. గత నెల రోజులుగా వీధికుక్కలకు కొత్త రోగం అంటుకుంది. కుక్కల ఒంటిపై వెంట్రుకలు ఊడి పోవడం,దద్దుర్లు రావడం, చిన్న చిన్న పుండ్లు ఏర్పడుతున్నాయి. పశువులకు లంపీస్కిన్ వైరస్ సోకినట్టే ఉంది. ఈ వ్యాధి ఒక దాని నుంచి మరొక దానికి వ్యాపిస్తుండటం ఆందోళన కలిగిస్తుంది. పశువైద్య సిబ్బంది లెక్కల ప్ర కారం మండలంలో 670 కుక్కలు ఉన్నాయి. వీటిలో చాలా కుక్కలకు ప్యారాసైట్ ఇన్ఫెక్షన్ వ్యాధి బారిన పడ్డాయి. ఇది రెండు రకాలుగా ప్రభావం చూపుతోంది. వాటి శరీరంపై వెంట్రుకలు ఊడిపోయి గజ్జి లాంటి దద్దుర్లు వస్తున్నాయి. రెండో రకం కొన్ని కుక్కల్లో మాత్రమే కనిపిస్తున్నాయి. వాటి కడుపులో, లి వర్‌లో ఇన్ఫెక్షన్లు ఏర్పడతాయని పశువైద్యాధికారులు చెబుతున్నారు. వ్యాధి బారిన పడిన కుక్కలకు ట్రీట్మెంట్ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించడం లేదు. ప్రస్తుతం ఈ వ్యాధి బారిన పడిన కుక్కలు చనిపోకున్న, వాటి ఆరోగ్య పరిస్థితి క్షిణిస్తోంది. దాదాపు ఆరు నెలలపాటు వైరస్ ప్రభావం చూపుతోంది. పశు వైద్యశాలకు మందుల సరఫరా లేక చికిత్స అందించే పరిస్థితి లేదు.

పిల్లలు, వృద్ధులకు ప్రమాదం : మల్లక్క, గృహిణి, తాడిచెర్ల

మా ఊరిలో చాలా రోజులుగా కుక్కల శరీరం మీద ఉన్న బొచ్చు ఊడిపోతుంది. రాలిపోయిన చోట పురుగులు ఉంటున్నాయి. ఆ కుక్కలను చూస్తే భయం వేస్తుంది. అవి నివాసాల్లోకి రావడంతో పిల్లలు, ముసలోల్లకు అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉంది.

చర్యలు తీసుకుంటాం : అభిలాష్, పశు వైద్యాధికారి

వీధి కుక్కలకు చర్మ సంబంధ రోగాలు వ్యాప్తి చెందిన మాటా వాస్తవమే. ఆ వ్యాధి నివారణకు డెర్మటైటిస్ ఐవర్మెక్టిన్ ఇంజక్షన్ వారం రోజుల పాటు ఇస్తే రోగ నివారణకు చర్యలు తీసుకోవచ్చు.